WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూన్ 10, 2025 | సంపుటి - 21 | సంచిక 264 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని

## తగ్గించాలి

అమెరికాతో చర్చల్లో భారత్ డిమాండ్



2లో..

TV3 CHANNEL

## విచారణ ఎదుర్కోవాల్సిందే..

కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు

## కల్పించడమే లక్ష్యం

- రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం
- అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి భూమిపూజ చేసిన మంత్రి

12లో

కరీంనగర్, జూన్ 9(నినాదం):



ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్

## బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

వివరాలు 2లో..







2లో..

## చెలరేగిన మావోయిస్టులు

- దండకారణ్యంలో పేలిన మందు పాతర
- ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన
- ఏఎస్పీ మృత్యువాత, జవాన్లకు గాయాలు
- నేడు భారత్ బంద్, పోలీసులు హై అలర్ట్

వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోండ్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

రాయ్‌పూర్/ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):



ఇంజనీర్ల సూచనల మేరకే

# నిర్మించాం..

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూ సి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం

ఆధారాలూ సమర్పించా.. మీడియాకు వెల్లడించిన హరీష్ రావు

2లో..

అధిష్టానం అనుమతి కోసం

# ఢిల్లీకి సీఎం



- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు..
- శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం.

2లో..

## సీఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

- రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం
- బిజెపి ఎంపీ లక్ష్మణ్ విమర్శలు



మహిళా సాధికారత మాటల్లో కాదు..

# చేతల్లో చేసి చూపిస్తాం..

- కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చుతాం
- అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి
- 'సీత' యాప్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి

## 8 లక్షలకు పెంపు

2లో..

- అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి ఏర్పాటు..
- వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ కీలక నిర్ణయం
- అర్చక సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేసిన మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ఉన్నతాధికారులు






## అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

- జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం
- చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు
- వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు



5లో..

## చర్చల్లో అమరావతి ప్రస్తావన ఎందుకు?

ఇదంతా ముందస్తు వ్యూహం ప్రకారమేనా

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్

5లో..

## పిఎస్సార్ బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో..

5లో..

సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాక్ ఇచ్చింది.. పీఎస్సార్ ఆంజనేయులు దాఖలుచేసిన బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)లో అవకతవకల కేసులో పీఎస్సార్, ధాత్రి మధు.. దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు- ధాత్రి మధు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్టు- ప్రకటించింది..

గౌడ్ల సంక్షేమం కోసం

## కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు భట్టి తదితరులు

2లో..

ఖమ్మం,జూన్9(నినాదం):

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు.

## ముంబైలో ఘోర విషాదం

పట్టాలు దాటుతుండగా ఐదుగురు దుర్మరణం



2లో..

ముంబై,జూన్9(నినాదం):

రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు-తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు.

# మహిళా సాధికారత మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం..

**హైదరాబాద్, నినాదం:**



రాష్ట్రంలో మహిళా సాధికారతను మాటల్లో కాదు, చేతల్లో చేసి చూపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని, ఇప్పటికే ఆ దిశగా ప్రయాణం మొదలు పెట్టామని వివరించారు. సోమవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్ లో 'షీ జాబ్స్' ఆధ్వర్యంలో రూపొందించిన 'సీత(SITHA – షీ ఈజ్ ది హీరో ఆల్వేస్)' యాప్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. 'కుటుంబాల్లో తమ హక్కులను మహిళలు స్వేచ్ఛగా వినియోగించుకుని నిర్ణయాలు తీసుకోగలిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతంది. ఆ దిశగా ఇంటి నుంచే మొదటి అడుగు పడాలి. కేంద్ర గణాంకాల శాఖ 'భారత్ లో పురుషులు, మహిళలు – 2024' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం తెలంగాణలో కుటుంబ నిర్ణయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో 86 శాతం, పట్టణాల్లో 89 శాతం మంది మహిళలు భాగస్వామ్యమవుతున్నారు. ఇవి అంకెలు కావు... మహిళా సాధికారతను సాకారం చేసేందుకు అడుగులు వేస్తున్న తెలంగాణ విజయగాథ ఇది' అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి మహిళలే పునాది. విద్య, ఉపాధి, నాయకత్వం, నిర్ణయాత్మక స్థానాల్లో ఎలాంటి వివక్ష లేకుండా మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మేం ప్రతిష్మాత్మకంగా ప్రారంభిస్తున్న ప్రతి పథకాన్ని మహిళల పేర్లపైనే ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతోనే 'ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025'కు శ్రీకారం చుట్టాం. 17 రకాల వ్యాపారాలను గుర్తించి వారిని పారిశ్రామికవేత్తలుగా మారేలా ప్రోత్సహిస్తున్నాం' అని చెప్పారు. 'మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఎస్ హెచ్ జీల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. మహిళల పేర్లపైనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా.. వాటికి వారినే యజమానులుగా మార్చే గొప్ప ప్రయత్నానికి శ్రీకారం చుట్టాం. స్కూల్ యూనిఫాం కుట్టు పనులతో మహిళా సంఘాలకు ఏటా రూ.80 కోట్ల మేర లబ్ది చేకూరుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నాం. తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. 31 జిల్లాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల ప్రారంభానికి చమురు సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం' అని రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం తరపున తీసుకున్న చర్యలను వివరించారు. '16 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఫలితంగా ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. పదేళ్లలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చాలనే సంకల్పంతో రూ.11600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాన్ని చేపడుతున్నాం' అని అన్నారు. 'సీత' యాప్ నైపుణ్య మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేస్తున్న గ్రామీణ మహిళలకు ఇది గొప్ప మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శ్రీలీలా, ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి, షీ జాబ్స్ నిర్వాహకురాలు సీత తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

**న్యూఢిల్లీ, నినాదం:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢల్లీ– వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జులై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు–ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ–తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

## విచారణ ఎదుర్కోవాల్సిందే..

**హైదరాబాద్, నినాదం:**



భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండిరగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## సీఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**హైదరాబాద్, నినాదం:**

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు–న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు–పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

**హైదరాబాద్,జూన్9(నినాదం):**

మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ 4 లక్షల నుంచి 8 లక్షలకు పెంపు

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాయాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ది చేకూరుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరము చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు.... మెడికల్ రీయింబర్స్‌మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి 28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు వారు గతంలో చెల్లించిన గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంచినట్టు చెప్పారు. ఇట్టి గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లిస్తామన్నారు. ఎవరైనా అకాలం చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/–ల నుండి రూ 30,000/– లకు పెంచినట్టు చెప్పారు. కాగా, ఈ అంశానికి సంబంధించి ప్రాంతీయ, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున లబ్ది జరుగుతుందని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముంబైలో ఘోర విషాదం

పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా–దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆదిలాబాద్ పట్టణంలో గాలిదుమారం

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ పట్టణంలో గాలిదుమారం బీభత్సం సృష్టించింది. పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో దాదాపు అరగంట పాటు గాలి వాన బీభత్సం సృష్టించింది. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీ–ల ప్రారంభోత్సవం రోజే క్రీడాకారులు ఉరుకులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపీ గోడం నగేశ్‌కు ప్రమాదం తప్పింది. ఆయన వేదికపైకి వెళ్తున్న సమయంలో ఈదురు గాలుల బీభత్సానికి –టె–ంట్లు– ఎగిరి, కర్రలు విరిగిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయన్ను వాహనం ఎక్కించారు. గాలిదుమారంతో క్రీడాకారులంతా క్రీడా పాఠశాలలో తలదాచుకున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# చెలరేగిన మావోయిస్టులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

దండకారణ్యంలో మావోయిస్టులు ఎదురు దాడికి దిగారు. చత్తీస్ గడ్ లోని సుక్మా జిల్లా కుంటాకు 5 కిలోమీటర్ల దూరంలో పోలీసులు ప్రయాణిస్తున్న వాహనాన్ని నక్సల్స్ మందుపాతరలతో పేల్చారు. ఈ ఘటనలో ఏఎస్పీ అకాశ్ రావు మృతి చెందగా ఓ డీఎస్పీ, జవాన్లకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. డోండ్రా అటవీ ప్రాంతంలో ప్రొక్లెన్ ను మావోయిస్టులు ఆదివారం రాత్రి దగ్ధం చేశారన్న సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లొస్తుండగా పోలీసులు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు.

**నేడు భారత్ బంద్..**

మంగళవారం మావోయిస్టులు భారత్ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కేంద్ర కమిటీ కార్యదర్శి నంబళ్ళ కేశవ రావు అలియాస్ బసవరాజ్ ఎన్ కౌంటర్ కు నిరసనగా బంద్ పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రొక్లెన్ దగ్ధం చేసినట్టుగా భావిస్తున్నారు.ఘటనా స్థలానికి వాహనంలో వెళ్లొస్తుండగా కుంట, ఎర్రబోర రహదారిపై పేల్చివేతకు పాల్పడ్డారు. అయితే ప్రొక్లెన్ దగ్ధం చేసి కవ్వింపు చర్యలకు పాల్పడినట్టయితే పోలీసులు వస్తారని మావోయిస్టులు అంచనా వేసినట్టుగా తెలుస్తోంది. దీంతో పోలీసులు భారీ మూల్యాన్ని చెల్లించుకోవల్సి వచ్చింది. ఇటీవల కాలంలో మావోయిస్టు పార్టీ నక్సల్స్ ఏరివేతలో భాగంగా ఎదురు కాల్పులు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో మావోయిస్టు అగ్రనేతలు మరణించారు. ప్రతీకారంతో ఉన్న మావోయిస్టులు శాంతి చర్చల అంశం తెరపైకి రావడంతో సుముఖత వ్యక్తం చేసిన మావోయిస్టులు కాల్పుల విరమణ ఒప్పందానికి ముందుకు వచ్చారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి మాత్రం చర్చల అంశంపై స్పష్టమైన వైఖరి వెలువడలేదు. భద్రతా బలగాలు మావోయిస్టుల ఏరివేత కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇంతకాలం స్తబ్దంగా ఉన్న నక్సల్స్ ఒక్కసారిగా పంజా విసిరారు. బంద్ కు 24 గంటల ముందు దండకారణ్యంలో మందుపాతర పేల్చడంతో పోలీసులు హై అలెర్ట్ అయ్యారు.

# అధిష్టానం అనుమతి కోసం ఢిల్లీకి సీఎం

**హైదరాబాద్,జూన్9(నినాదం):**

సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు– మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు– కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.

# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ– హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ– హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు–ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు–కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు– ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు–అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిరచింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు– రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు–ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు

# ఇంజనీర్ల సూచనల మేరకే నిర్మించాం..

హైదరాబాద్, నినాదం:



మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ– ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ– అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు– కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు– చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేందప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు.

## నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

- పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలి
- జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క సమీక్ష





**హైదరాబాద్, ములుగు ప్రతినిధి, (నినాదం):** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సిఎస్ కే. రామ కృష్ణా రావు లతో కలిసి బడిబాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపైజిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకు స్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువులోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అంగన్వాడీలను బలోపేతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడీలను ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న కేంద్రాలను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపులలో జాయిన్ చేయాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టరులు ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కుట్టు పనులు వేగంగా పూర్తవుతు న్నాయని అన్నారు. నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలకు చోటులేదు



- పకడ్బందీగా అర్హులకే ఇండ్లు కేటాయింపు చేశాం
- అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదోడి సొంతింటి కలను నెరవర్చేలా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలకు చోటు లేదని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి స్పష్టం చేశారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీని, సీతక్కను బద్నాం చేయాలని బిఆర్ఎస్.పార్టీ నాయకులు చూస్తున్నారని, ఇకపైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు. గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో బి.ఆర్.ఎస్.పార్టీ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని, ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్కకే దక్కిందన్నారు. మంత్రి సీతక్క నిరంతరం ప్రజా సేవ కోస పరిత పిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకు వచ్చిందన్నారు. మంత్రి కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని, గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్నసోయి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎందుకు లేదని, కాంగ్రెస్ పార్టీ ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని, ఖచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తామన్నారు. మళ్ళీ దసరా పండుగ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అలాగే నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండని, అంతే కానీ సీతక్క మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు పేట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి



**మహాదేవపూర్ జూన్ 9, (నినాదం న్యూస్):** అనారోగ్యంగా ఉందని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన ఓ వ్యక్తి ప్రాణాలు గాలిలో కలిసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో చోటు చేసుకుంది. మహాదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి నాగరాజు (27) అనే వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో వేసిన ఇంజక్షన్ వికటించి మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాళ్ల బండి నాగరాజు సరిగా అన్నం తినటం లేదని మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తీసుకురాగా పరిశీలించిన డాక్టర్ ఇంజక్షన్ వేసుకోమని ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చారు. ఈక్రమంలో ఆస్పత్రిలోని నర్సు నాగరాజుకు ఇంజక్షన్ వేయటంతోనే ఒక్కసారికి అస్వస్థతకు గురై చెమటలు వచ్చి నురుగు కక్కాడు. అది గమనించిన ఆసుపత్రి డాక్టర్లు వెంటనే అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడికి వెళ్ళగానే డాక్టర్లు నాగరాజు మృతి చెందాడని ధ్రువీకరించినట్లు తెలిపారు. కాగా ఇంజక్షన్ వికటించడంతోనే నాగరాజు మృతి చెందాడని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనలకు దిగారు.కాగా ఈ సంఘటనపై మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపర్డెంట్ విద్యావతి వివరణ కోరగా వాంతులు విరోచనాలతో ఆసుపత్రికి రాగా వెంటనే గ్లూకోస్ ఎక్కించి ఇంజక్షన్ ఇచ్చామని అతనికి ఫిట్స్ రావడంతో వెంటనే అంబులెన్స్ తో జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణంలోని 33వ వార్డుకు చెందిన పురోహితులు వరదా చార్యులు ఆకస్మికంగా మరణించారు. ఈ వార్త తెలుసుకొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి మత్రుదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, శేఖర్ నాయక్, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, ఆరిఫ్, స్టార్ రహీం, ఎకె పాషా, వాజీద్, చిట్యాల రాము, యుగేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, నీలస్వామి, గొంది రేణు బాబు, దండు శ్రీను, దండు యాది, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసిని త్వరలోనే పూర్తి చేస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 9 (నినాదం న్యూస్):** కెసిఆర్ తెలంగాణను దోచుకొని దాచుకున్నాడని అప్పుల పాలు చేశాడని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాల గూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దోచుకుని దాచుకోబట్టే నేడు గోస్ కమిషన్ ముందు చేతులు కట్టుకొని నిలబడాల్సిన పరిస్థితికి కెసిఆర్ వచ్చాడని ఆయన అన్నాడు. తెలం గాణ సమాజం ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పినా కూడా వారికి ఇంకా జ్ఞానోద యం కాలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ సమాజానికి ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ ప్రభుత్వం కమిషన్ల కోసమే చూసిందని ఆయన అన్నారు. తెలంగాణలో వేలకోట్లతో రోడ్లు వేయిస్తున్నామని ఆయన తెలిపారు మండలాల నుండి జిల్లా హెడ్ కోర్టులకు డబల్ రోడ్డు గ్రామాల నుండి మండలాలకు సింగర్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బిసిని త్వరలోనే పూర్తి చేసి కరువుతో అల్లాడుతున్న మహబూబ్నగర్ నల్గొండ జిల్లాకు మీరు అందిస్తామని ఆయన తెలిపారు కాంగ్రె స్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. మిర్యాల గూడలో మిర్యాలగూడ బైపాస్ లో నాలుగు పైవంతలను త్వరలోనే పోస్ట్ చేస్తా మని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఉన్నారు

## మా గ్రామ ఓటర్లను విడదీయొద్దు

### - ఇబ్రహీంపల్లి గ్రామ ప్రజల విన్నపం



**చేవెళ్ల జూన్ 09(నినాదం న్యూస్):** మా గ్రామంలోని ఓటర్లను విడదీయొద్దని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ ను ఇబ్రహీంపల్లి గ్రామస్తులు అభ్యర్థించారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామస్తులు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మా గ్రామ పంచాయతీ ఓటర్లను విడదీయొద్దని వినతి పత్రం అందజేశారు. మా యొక్క గ్రామపంచాయతి ఓట్లను ఒకే వార్డులో ఉంచాలని ఇబ్రహీంపల్లి గ్రామపం చాయతీ ప్రజలను మూడు ముక్కలుగా చేయొద్దని మా ఓట్లను రామన్న గూడలో కల్పవద్దని కోరుకున్నారు. మా గ్రామంలో 1000ఓట్లు ఉన్నాయని మా యొక్క వార్డుకి సరిపడ ఓట్లను చేవెళ్ల నుండి కలపాలని కోరుకోవడం జరిగింది. మా యొక్క గ్రామ ప్రజలను మూడు ముక్కలుగా చేస్తే అభివృద్ధిలో వెనుకబడి పోతామని గ్రామస్తులన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు .సాయిలు,ఫైండ్ల బాల్ రెడ్డి , మోహన్ రెడ్డి, బి. మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, దర్శన్ గౌడ్, వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్ఎండి. దాతర్, ఎండి. ఉస్మాన్, చేవెళ్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ, జూన్ 9 (నినాదం న్యూస్):** పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు, గ్లౌజులు, దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వంద రోజుల కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. కాలువలు వీధిలో చెత్తాచెదారాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కోదాడలో 250 కోట్లతో త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు



**ఆసిఫాబాద్ ,జూన్ 9 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర పెట్రోలియం, సహజ వన రులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్ అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని గొర్రె గుట్ట, బోర్లకుంట, కొత్మీర్, దహేగాం, హత్తిని తదితర ప్రాం తాలలో కేంద్ర బృందం పర్యటించి జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు కాలువలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలోని అసంపూ ర్తి ప్రాజెక్టులను పరిశీలించి ఆగిపోవడానికి గల కారణాలు, పూర్తి చేయడానికి చేపట్టవలసిన చర్యలను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని కాలువలను పరిశీలించడం జరిగిందని, ఆయా గ్రామ శివారులలో నిర్మాణమైన ప్రాజెక్టు కాలువలతో పాటు నిర్మాణం కానున్న కాలువల పరిస్థితులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. పూర్తిచేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రేమోన్ ఎస్ పిళ్ళై, కేంద్ర భూగర్భ జలవనరుల ఈ.ఈ. వెంకటేశ్వర్లు, హెచ్. ఈ. కుమారస్వామి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డి.ఈ. భాను మూర్తి, ఈ.ఈ. ప్రభాకర్, ఎ.ఈ.లు క్రాంతి, సాయి తేజ, తహసిల్దార్ మునావర్ షరీఫ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జూన్ -09(నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కురాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. **కోణిజెర్ల మండలం....** కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏం గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
**చింతకాని మండలం...** నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్బాందు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు

### ఊరెళ్లలో గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం



**చేవెళ్ల జూన్ 09(నినాదం న్యూస్):** ఆధునిక పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడును పొందవచ్చు అని రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్త కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సోమవారం చేవెళ్ల మండలంలోని ఊరెల్లా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీని యర్ శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్ ప్రగతి కుమారి గారు పాల్గొన్నారు. వ్యవసాయలో సరైన సాగు పద్ధతులు పాటించాలని వాటి ద్వార అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. గ్రామంలో నీ పలు పంటల మీద అవగాహన పెంచారు. భూసార పరీక్షలు,వాటి ప్రాముఖ్యత,ఎంత మోతాదులో ఎరువులు వాడాలో,భూసారాన్ని ఏ విధంగా పెంచుకోవాలో వివరించారు. అధిక దిగుబడులు ఎలా రాణించాలో శాస్త్రీయం రైతులకు వివరించారు. అదేవిధంగా డాక్టర్ జె.రవీందర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ మరియు ప్రాముఖ్యత తెలియజేస్తూ, ఈ వానకాలం పంట నుండి మట్టి పరీక్ష చేసుకుని సరైన మోతాదులో రసాయనిక ఎరువులని, సేంద్రియ ఎరువులతో కలిపి పంట దిగుబడులను పెంచుకోవాలని తెలియజేశారు.గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని ఏ విధంగా నివారించాలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యం.ప్రతిభ గారు మాట్లాడుతూ గ్రామంలో ని రైతులు తప్పని సరిగా పంట మార్పిడి చేస్తూ సుస్థిర వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు,నకిలి విత్తనాలు గురించి మాట్లాడు రైతులు తగ్గిన జాగ్రత్తలు చెపటలని తెలిపారు గ్రామ రైతులందరూ ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క సందేహాలను శాస్త్రవేత్తలతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఆత్మ గౌరవానికి ప్రతీక సొంత ఇల్లు

### చిన్న మంగళారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ చేసిన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల జూన్ 09 (నినాదం న్యూస్):** పేదవాడి ఆత్మగౌరానికి ప్రతీక సొంతిల్లు అని, నాడు నేడు పేదోడికి కొండంత అండ కాంగ్రెస్ పార్టీని అని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేనా భీమ్ భరత్ పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొహినాబాద్ మండలం చిన్న మంగళవారం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం భూమి పూజ చేసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక సొంతింటి కల అని, నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన, పేదకు ప్రజల అండ, కాంగ్రెస్ పార్టీ జెండాని అని అన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. మంజూరు అయిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు సకాలంలో ఇల్లు నిర్మిం చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మానయ్య జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి సర్దార్ నగర్ మర్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి కేబుల్ రాజు, మండల సీనియర్ నాయకులు గన్నెపాగ నర్సింగ్ రావు, అల్లం శ్రీనివాస్ రెడ్డి, జయరాం రెడ్డి,మండల ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షులు టి బిక్షపతి, చిన్నమంగళారం గ్రామ మాజీ సర్పంచ్ అద్దెట్ల వాసు దేవులు, మాజీ డైరెక్టర్ గుబ్బ వెంకటే శం, సీనియర్ నాయ కులు నియజుద్దీన్, నజీర్, మొండి ఆనందం, గన్నెపాగ ప్రవీణ్,నడిమింటి రత్నం, డైరెక్టర్ నడిమింటి గంగమ్మ ఇందిరమ్మ కమిటీ మెంబెర్ గన్నెపాగ అనుసుజా, నస్రీన్ బేగం, ఆంజద్, ఫయస్, షఫీ, అజీమ్, మహ్మద్, ఉమ్మార్,సురేష్ అందాపూర్ ఎఅజీజ్ నగర్, మాణిక్య రెడ్డి జైపాల్ రెడ్డి నరేందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి చిలుకూరు వీరభద్ర స్వామి కనగల రాజు ప్రభాకర్ రెడ్డి వీరన్నపేట్ విట్టల్ ఎలుక గూడా మీనాజ్ బాకారం చంద్రశేఖర్ అజిత్ నగర్ అశోక్ తదిరర నాయకులు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సంపాదకీయం

## స్కూళ్లు తెరిచే వేళ..
# నిర్లక్ష్యం వీడాలి!



మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తు న్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరుగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాల తో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధా నంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావిం చాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడల ను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థుల కు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదం డ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహ కాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణిం చేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కార ణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# భావి తరాలకు స్ఫూర్తి 'ప్రతిజ్ఞ'

### జూన్ 10 పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతి



విద్యార్థుల రోజువారీ బడి కార్యక్రమాలు ప్రార్థనతో ప్రారంభం అవుతాయి. అందులో భాగంగా జాతీయ గీతం, జాతీయ గేయంతో పాటు భారతదేశం నా మాతృభూమి అనే జాతీయ ప్రతిజ్ఞను కూడ విద్యార్థులు చదువుతారు. ఇంతకీ జాతీయ ప్రతిజ్ఞను రాసింది ఎవరో తెలుసా! ఆయనే మన తెలుగు జాతి ఆణిముత్యం నల్గొండ జిల్లా ముద్దు బిడ్డ పైడిమర్రి వేంకట సుబ్బారావు. నల్గొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో 1916 జూన్ 10న రాంబాయమ్మ, రామయ్య దంపతులకు వేంకట సుబ్బారావు జన్మించారు . ఈయనకు చిన్నప్పటి నుంచి కూడా దేశభక్తి ఎక్కువ. సాహిత్యం పట్ల ఆసక్తి కలిగి ఉండేవాడు. సాహిత్య కార్యక్రమాల్లో, సమ్మేళనాల్లో తరుచుగాపాల్గొం టుండేవాడు. పైడిమర్రికి తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబ్బీ, పారసీ, ఇంగ్లీష్ భాషలు కూడా వచ్చు. 1962లో విశాఖపట్నంలో ట్రెజరీ విభా గంలో పనిచేస్తున్నప్పుడు భారత్ చైనా యుద్ధం జరిగింది. ఆ సమ యంలో చైనా ప్రభుత్వం తమ దేశ విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించే గేయాలను పాఠ్యపుస్తకాలలో పెట్టింది. అది తెలుసుకొన్న పైడిమర్రి భారత దేశ విద్యార్థులకు కూడా ఏదైనా అలాంటి రచన ఉండాలనుకొన్నా డు. అందుకే జాతీయ సమైక్యతను తెలిపేవిధంగా ప్రతిజ్ఞను రూపొందించారు. ఈ ప్రతిజ్ఞ ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని పెంపొందిం పజేసి జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడి



మన దేశ వారసత్వ సంప దను కాపాడుకోవాలని ప్రతి వారిని గౌరవించి వారితో సహోదరులకు మెలగాలని బోధిస్తుంది. విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పి వారు సన్మార్గంలో వెళ్లడానికి ప్రతిజ్ఞ తోడ్పడుతుంది. పైడిమర్రి తాను రాసిన ప్రతిజ్ఞను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలిసిందిగా ప్రముఖ సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు తెన్నేటి విశ్వనాథంకు చెప్పారు. అప్పుడు కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా, పీవీజీ రాజు విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. తెన్నేటి ప్రతిపాదనతో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞను అచ్చువేసింది. ఇదే సమయంలో పైడిమర్రి విశాఖపట్నం నుండి బదిలీ కావడం వల్ల ఆ విషయం అతనికి తెలియలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రచయిత పేరు లేకుండానే ప్రతిజ్ఞను ముద్రించడం వలన ప్రతిజ్ఞను రాసింది ఎవరో చాలా మందికి తెలియకుండా పోయింది. 1964లో కేంద్రీయ విద్యామండలి బెంగుళూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞను జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరిస్తూ 1965 జనవరి 26 నుండి అన్ని పాఠశాలలో విద్యార్థులు తప్పనిసరిగా జాతీయగీతం, జాతీయ గేయంతో పాటు జాతీయ ప్రతిజ్ఞను కూడా చదవాలని తీర్మానించింది. కానీ అందులో కూడ పైడిమర్రి పేరును ముద్రించలేదు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో పెట్టిన ప్రతిజ్ఞను తానే రాశానని చెప్పుకొనే దుస్థితి ఆయనకు ఏర్పడింది. ప్రముఖ రచయిత ఎలికట్టె శంకర్రావు,జనవిజ్ఞాన వేదిక మొదలగు సంస్థలు ప్రతిజ్ఞతో పాటు పైడిమర్రి వేంకట సుబ్బారావు పేరును కూడా పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని తీవ్ర ప్రయత్నాలు చేయడం వలన 2015 - 16 విద్యాసంవత్సరం నుండి ప్రతిజ్ఞతో పాటు పైడిమర్రి వేంకట సుబ్బారావు పేరును కూడా రెండు తెలుగు రాష్ట్రాలలోని పాఠ్యపుస్తకాలలో ముద్రిస్తున్నారు. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం ముద్రించిన ఐదవ తరగతి తెలుగు పాఠ్యపుస్తకం వెనుకవైపు అట్ట మీద కూడా పైడిమర్రికి సంబంధించిన వివరాలను పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతిజ్ఞను ఇంగ్లీష్ తో పాటు మరికొన్ని భారతీయ భాషల్లోకి కూడ అనువాదం చేయించింది. కాలనుగుణంగా కొన్ని స్వల్ప మార్పులతో ఇప్పుడు ప్రతి పాఠశాలలో ఉదయం గంట మోగగానే జాతీయగీతం జాతీయ గేయంతో పాటు జాతీయగేయం పైడిమర్రి వెంకట సుబ్బారావు రచించిన ప్రతిజ్ఞ పలుకులు కూడా విద్యార్థుల నోట ప్రతిధ్వనిస్తున్నాయి. పైడిమర్రి వారి జాతీయ ప్రతిజ్ఞను "ది ఫర్గాటెన్ పెట్రియాట్" పేరుతో ఆంగ్లంలో, హిందీలో 'భారత్ మేరీ మాతృభూమి హై' పేరుతో ప్రముఖ ప్రచురణ సంస్థ వి.జి.ఎస్ ముద్రణ చేసింది. వ్యక్తి కన్నా వ్యవస్థ బాగుండాలని కోరుకునే పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవితం నేటి తరం వారందరికీ ఆదర్శం అనడంలో ఎలాంటి సందేహం లేదు. వ్యక్తి కంటే దేశం ముఖ్యమని భావించే ఉన్నత వ్యక్తిత్వం కలవాడతడు. ప్రతిజ్ఞ రచయిత గురించి తెలు సుకోవాలనే "భారత దేశం నా మాతృభూమి" అనే పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది. గురజాడ అప్పారావు దేశభక్తి గీతంలాగా వెంకట సుబ్బారావు ప్రతిజ్ఞ ప్రతి భారతీయుడి మదిలో దేశభక్తి భావాన్ని పెంపొందింపజేస్తుంది. భారతీయులంతా ఒకటేనని ఐకమత్య భావాన్ని చాటిన ప్రతిజ్ఞకు ప్రభుత్వం మరింత ప్రాముఖ్యతను కల్పించి, భారతీయ భాషాలన్నింటిలోకి పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాం శంగా చేర్చి భావితరాలకు స్ఫూర్తిని నింపాలి. గత ఏడాది తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరిం చుకొని అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ "గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించా రు. అదే విధంగా ప్రతిజ్ఞ రాసిన పైడిమర్రి వెంకట సుబ్బారావును కూడా తెలంగాణ ప్రభుత్వం గుర్తించి గౌరవించాలి.

**– కామిడి సతీష్‌రెడ్డి,**
**భూపాల్‌పల్లి జిల్లా, 9848445134**

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే..!

**విజయవాడ, జూన్ 9 (నినాదం) :** ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయి వేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉ న్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుంద నుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నా యి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ,

**అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు**


**ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు**



విశాఖ పట్టణాల్లో కేంబ్రిడ్జ్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీషర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# ఇంకు పెన్ను అంతరించి బాల్ పాయింట్ పెన్ అవతరించే!

**(10 జూన్ "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం" సందర్భంగా)**




రాయడానికి అందుబాటులో ఉన్న ఏకైక ఉత్తమ సాధనం "బాల్‌పాయింట్" పెన్ లేదా "బాల్ పెన్" అని మనకు తెలుసు. చిన్నారి నుంచి పండు ముసలి వరకు అందరి హస్త భూషణం బాల్ పెన్. బాల్ పెన్‌ను చూడని, స్పర్శించని వారు ఉంచారా ! విద్యా బోధన, విద్యావంతుల జేబు భూషణం, వ్యాపార గణాంకాల పునాది, సమాచార వితరణశీలి పెన్ను మాత్రమే. నేడు ప్రపంచవ్యాప్తంగా పెన్ను అంటేనే బాల్‌పాయింట్ పెన్ అనేది నిర్వివాదాంశం. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా మన ఇంటి నేస్తం అయ్యింది బాల్ పెన్ను. గతంలో ఇంకులో ముంచి రాసుకునే పన్నులు, సిరా నింపి రాసుకునే పన్నులను చూసాం. నేడు ఇంకా పెన్ను అంతరించిపోయింది. బాల్‌పాయింట్ పెన్ను మన నిత్య నేస్తం అయ్యింది.

**జాతీయ బాల్‌పాయించ్ పెన్ దినోత్సవం...**

1888లో జాన్ లావుడ్ అనే శాస్త్రవేత్త ఇంకు పెన్నును కనుగొనడం జరిగింది. ఇంకు పెన్ను వాడుకలో వచ్చిన అసౌకర్యాల వల్ల మరో మెరుగైన పెన్ను అవసరం ఏర్పడింది. 1938లో "లాజ్లో బిరో" అనే హంగేరియన్ జర్నలిస్టు బాల్‌పాయింట్ పెన్నులు తెలిసాయి రూపొందించడం, తర్వాత 10 జూన్ 1943న తన సోదరుడు ఇంజనీర్ "జియార్జీ బిరో"తో కలిసి బాల్పాయింట్ పెన్నును పెటెంట్ చేయడం జరిగింది. ఈ పరమ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 10 జూన్న ప్రపంచ దేశాలు "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం (నేషనల్ బాల్‌పాయింట్ పెన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినం వేదికగా పెన్నులు కృతజ్ఞతలు తెలపడం, వివిధ రకాల పెన్నుల ప్రదర్శనలు, పెన్నులను అలంకరించి కృతజ్ఞతలు తెలపడం, పెన్‌తో మన ఆప్తులకు ఉత్తరం రాయడం, పెన్ను ప్రాధాన్యాన్ని గూర్చి వ్యాసం రాయడం, బాల్ పెన్ ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. నాటి నుంచి నేటి వరకు విద్యాలయాలు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, కార్యాలయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, అన్ని వర్గాల ప్రజలు/యువా/పిల్లలకు ఆత్మీయ నేస్తంగా, గౌరవాన్ని పెంచే చవకైన సాధనంగా, జేబుకు అలంకారంగా బాల్‌పాయింట్ పెన్ను అపార అద్వితీయ సేవలను అందిస్తున్నది. బాల్‌పాటింట్ పెన్ సాధనంగా విద్యా బోధనలు, సాంస్కృతిక వికాసం, ఆర్థిక వ్యవస్థలు, సగటు మనిషి జీవనశైలిలో ఓ అవిభాజ్య భాగం అయ్యింది. ఒక్క బాల్‌పాయింట్ పెన్‌తో దాదాపు 50,000 పదాలు రాస్తూ 100 పేజీల వరకు రాయవచ్చు. ప్రతి ఒక్కరు సాలీనా సగటున 4.3 బాల్ పెన్నులను వాడడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సెకనుకు 125 బాల్ పెన్నుల అమ్మకాలు జరుగుతున్నాయి. పలు రకాల బ్రాండ్లు, అద్భుత ఆకృతులు, ఆకర్షణీయ కళా సంపదలతో బాల్ పెన్నులు మనకు అందుబాటులో ఉన్నాయి. తరగతి గది గుండెకాయ బాల్ పెన్ అని తెలుసుకోవాలి. అందరికీ చవకగా అందుబాటులో ఉన్న బాల్‌పాయింట్ పెన్నులు నమ్మకమైన, నాణ్యమైన, మృదు రాతల ధారలు పారిస్తున్నాయి. తేలికగా పేపరుపై పారడం, సులభంగా ఆరిపోవడం, అందమైన రాతలకు వారధిగా కావడం బాల్ పెన్ను ప్రత్యేకతలుగా పేర్కొనాలి. ఆకర్షణీయమైన రంగులు, వివిధ కాళాకృతులతో నేడు బాల్ పెన్నులు పిల్లలు/యువతలో చదుకోవాలనే, రాయాలనే ఉత్సుకతను ప్రేరేపిస్తున్నాయి. నేడు అందమైన బాల్‌పాయింట్ పెన్నులు వ్యక్తుల స్థాయిని, వ్యక్తిత్వాలను చెప్పకనే చెబుతున్నాయి. మన జేబులో చేరిన పెన్ను మన హృదయ ఉపరితలంపై నాట్యమాడుతూ మనకు సమోన్నత గౌరవాన్ని ఆర్జించి పెడుతున్నాయి. మన జీవితంలో ఒక విడదీయరాని భాగమైన బాల్‌పాయింట్ పెన్నులను పూజాగదిలో ఇష్టదైవం ముందు పెట్టి మనకు విజ్ఞాన వివేకాలను అందించమని వేడుకుందాం. మన బాల్‌పాయింట్ పెన్నుకు శతకోటి వందనాలు అర్పిద్దాం, సన్మార్గంలో నడిచే ధైర్యాన్ని ఇవ్వమని వేడుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# హాస్యరస ప్రధాన చిత్ర దర్శకుడు ఇ.వి.వి

**జూన్ 10... ఇ.వి.వి సత్యనారాయణ జయంతి**

టాలీవుడ్‌లో అత్యంత విజయ వంతమైన దర్శకుడిగా ఇ.వి.వి సత్యనారాయణ నిలిచాడు. ఆయన 80 మరియు 90 లలో చాలా సూపర్ హిట్స్ ఇచ్చాడు. రాఘవేంద్ర రావు సీనియర్ దర్శకునిగా దూసుకుపోతున్న రోజుల్లో ఆయనకు గట్టి పోటీ ఇచ్చి అంతకు మించిన హిట్లు అందు కున్నాడు ఇ.వి.వి.. రాఘవేంద్ర రావు స్టార్ హీరోలతో సినిమాలు తీస్తే, ఇ.వి.వి. చిన్న హీరోలు, మధ్యస్థ హీరోలతో తీసి, హిట్లు, సూపర్ హిట్లు సాధించాడు. అలా 70 కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించిన కమర్షియల్ హిట్‌లతో కె రాఘవేంద్రరావుకు గట్టి పోటీ ఇచ్చాడు. ఆయన సినిమాల్లో కామెడీకి పెద్ద పీట వేసేవాడు. అప్పట్లో చాలా బాధగా ఉంటే.. మద్యం వదిలేసి ఇ.వి.వి సినిమాలు చూడండి అంటూ జోకులు కూడా వేసుకునే వాడట. ఆయన సినిమాల్లో నాన్ స్టాప్ కామెడీ ఉండేది. ఇప్పటికీ ఇ.వి.వి సినిమాలు చూసి ఎంజాయ్ చేసే వాళ్ళు చాలా మంది ఉన్నారు. అయితే తొలుత ఇ.వి.వి తన మొదటి సినిమా ఇ.వి.వి రాజేంద్ర ప్రసాద్ ను హీరోగా పెట్టి తీసిన చెవిలో పువ్వు చిత్రం పెద్ద ఫ్లాప్ అయ్యింది. ఫ్లాప్ అయ్యిందని%ొ% గోదావరిలో దూకి చావాలని అనుకున్నాడట. ఓ సారి రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు ఈ అఘాయిత్యానికి పాల్పడడం అనుకుని.. మళ్ళీ తన పిల్లలు, భార్య గుర్తొచ్చి ఆగిపోయాడట. తరువాత ఆయన ప్రతిభను గుర్తించిన నిర్మాత రామానాయుడు 'ప్రేమఖైది' అనే చిత్రం చేసే అవకాశం కల్పించారు. అది పెద్ద హిట్ అయ్యింది. దీంతో వరుస అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి%ొ% అంటూ ఆయన చిన్న కొడుకు అల్లరి నరేష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం జరిగింది. ఇ.వి.విగా ప్రసిద్ధిచెందిన ఈదర వీర వెంకట సత్యనారాయణ (జూన్ 10, 1958 - జనవరి 21, 2011) తెలుగు సినిమా దర్శకుడు. తెలుగులో పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించిన దర్శకుడు. జంధ్యాల శిష్యుడు. జంధ్యాల ఒరవడిలో హాస్యప్రధాన చిత్రాలు నిర్మించాడు. జంధ్యాల కంటే కొంతఘాటైన హాస్యాన్ని చిత్రాల్లో ప్రవేశ పెట్టాడు. రాజేంద్ర ప్రసాద్ తో ఆ ఒక్కటి అడక్కు, అప్పుల అప్పారావు, ఆలీబాబా అరడజను దొంగలు వంటి చిత్రాలు, నరేష్ తో జంబలకిడి పంబ మొదలైన చిత్రాలు తీశాడు. సీతారత్నంగారి అబ్బాయి, ఏవండీ ఆవిడ వచ్చింది (శోభన్ బాబు) లాంటి చిత్రాల తర్వాత ఆమె, తాళి వంటి మహిళా పరమైన చిత్రాలు తీశాడు. అగ్రనటులైన చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లతో చిత్రాలు తీశాడు. తర్వాత కుమారులిద్దర్ని హీరోలుగా పరిచయం చేశాడు.

సత్యనారాయణ పశ్చిమ గోదావరి జిల్లాలోని దొమ్మేరులో వ్యవసాయ కుటుంబంలో పుట్టాడు. నాన్న వెంకటరావు, అమ్మ వెంకటరత్నం. ఆయన కుటుంబానికి దొమ్మేరులో 70 ఎకరాల పొలం ఉండేది. బాల్యం నుండి సినిమాలంటే ఆసక్తితో కనీసం వారానికి రెండు సినిమాలైన చూసేవాడు. ఇంటర్మీడియట్ వరకు బుద్ధిగానే చదివినా, ఇంటర్‌కు నిడుదవోలు వెళ్ళిన సత్యనారాయణ కాలేజికి వెళ్ళకుండా రోజూ ఉదయం ఆట, మధ్యాహ్నం ఆట సినిమాలను చూడటం ఎక్కువై, హాజరు తక్కువై ఇంటర్మీయడ్ తప్పాడు. అప్పుడు సత్యనారాయణ తండ్రి ఆయన ను కాలేజీకి పంపించి లాభం లేదని నిశ్చయించి తండ్రితో పాటు పొలం పనులు చూసుకోవటానికి నియమించాడు. 19 యేళ్ళకే 1976లో సరస్వతి కుమారితో పెళ్ళైంది. తర్వాత ఇద్దరు కొడుకులు పుట్టారు. వారికి రాజేష్, నరేష్ అని పేరు పెట్టారు. కొన్నాళ్ళకు వ్యవసాయంలో పెద్ద నష్టాలు రావడంతో పొలాలు అమ్మేయ వలసిన పరిస్థితి కలిగింది. ఆ పరిస్థితుల్లో అక్కడ ఉండటానికి సత్యనారాయణ ఇబ్బంది పడి ఎక్కడికైనా మరో ఊరికి వెళ్ళిపోవాలను కున్నాడు. ఇ.వి.వి స్నేహితుడు నిర్మాత నవతా కృష్ణంరాజు మేనల్లుడైన సుబ్బ రాజును సంప్రదించి ఒక సిఫారుసు ఉత్తరం పట్టుకుని మొదటిసారి మద్రాసు వెళ్ళాడు. నవతా కృష్ణం





రాజును కలిసి ఉత్తరం ఇవ్వగా ఆయన సినీరంగంలో జీవితం అనుకున్నంత సులభం కాదని, తిరిగి సొంత ఊరికి వెళ్ళిపొమ్మని హితవు చెప్పాడు. దాంతో పూర్తిగా నిరాశచెందిన సత్యనారాయణ, తిరిగి వెళ్ళినా చేసేదేమీ లేదనుకుని మద్రాసులోనే ఉండి వివిధ ప్రదేశాలు తిరుగుతుండేవాడు. పాండీ బజారుకు వెళ్ళి అక్కడ సహాయ దర్శకులు చెప్పుకునే మాటలు వినేవాడు. ప్రతి ఉదయం నవత కృష్ణంరాజు కార్యాలయం గేటు వద్ద నుంచుని ఉండేవాడు. ఒక నెలరోజుల తర్వాత కుర్రవాని పట్టుదలను చూసి ఏం చెయ్య గలవు అని అడిగాడు. సహాయ దర్శకున్ని అవుతానని చెప్పిన ఇ.వి.విని కనకాల దేవదాసు క్రింద ఓ ఇంటి భాగోతం సినిమాకు సహాయ దర్శకునిగా అవకాశం కల్పించాడు. రంభ, రచన, ఊహ, రవళి నటీమణులను తెలుగు చిత్ర సీమకు అయన పరిచయం చేశాడు.

చెవిలో పువ్వు (1990), ప్రేమ ఖైదీ (1991), అప్పుల అప్పారావు (1991), సీతారత్నం గారి అబ్బాయి (1992), 420 (1992), జంబలకడి పంబ (1992), ఏవండీ ఆవిడ వచ్చింది (1993), వారసుడు (1993), ఆ ఒక్కటీ అడక్కు (1993), అబ్బాయి గారు (1993), ఆలీబాబా అరడజను దొంగలు (1994), హలో బ్రదర్ (1994), మగ రాయుడు (1994), ఆమె (1994), అల్లుడా మజాకా (1995), ఆయనకి ఇద్దరు (1995), తెలుగు వీర లేవరా (1995), ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు (1996), అదిరింది అల్లుడు (1996), అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (1996), చిలక్కొట్టుడు (1996), వీడెవడండీ బాబు (1997), నేను ప్రేమిస్తున్నాను (1997), తాళి (1997), మా నాన్నకి పెళ్ళి (1997), ఆవిడా మా ఆవిడే (1998), మావిడాకులు (1998), కన్యాదానం (1998), నేటి గాంధీ (1999), సూర్యవంశం (1999), పిల్ల నచ్చింది (1999), చాలా బాగుంది (2000), గొప్పింటి అల్లుడు (2000), అమ్మో ఒకటో తారీఖు (2001), మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది (2001), ధాంక్యూ సుబ్బారావ్ (2001), వీడెక్కడి మొగుడండి (2001), హాయ్ (2002), తొట్టి గ్యాంగ్ (2002), ఆడంతే అదోటైపు (2003), మా అల్లుడు వెరీగుడ్డు (2003), ఆరుగురు పతివ్రతలు (2004), ఎవడి గోల వాడిది (2005), నువ్వంటే నాకిష్టం (2005), కితకితలు (2006), అత్తిలి సత్తిబాబు ఎల్ కెజి (2007), పెళ్ళైంది కానీ... (2007), ఫిట్టింగ్ మాస్టర్ (2009), బెండు అప్పారావ్ ఆర్‌ఎంపి (2009), బురిడి (2010), కత్తి కాంతారావు (2010) తదితర చిత్రాలకు దర్శకత్వం వహించాడు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

## కనిపించని శక్తి దేవుడు !



దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు.దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది.విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమండ్ స్టార్స్

- సమాజ పురోగతికి విద్య దోహదం
- విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయులే మార్గదర్శకులు
- విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా..
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్





**విజయవాడ, జూన్9(నినాదం న్యూస్):** పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ -2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, మున్సిపల్ కమిషనర్ హెచ్.యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ వ్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా సర్వీసులను వెర్సాటైల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర -2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోనూ అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని, ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్ర భాగాన నిల్పడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియేట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరింత ప్రోత్సహించి ఉత్తేజపరిచేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధమైన వినూత్నంగా "షైనింగ్ స్టార్స్" పేరుతో అవార్డులను ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారిలోనూ వారి తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి గౌరవ భావం కలిగించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభతో పాటు పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన అధిరోహించవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలామ్ లాంటి వారి విజయ గాధలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. విద్యార్థుల విజయాల వెనక ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, సమాన అవకాశాలు లభిస్తే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమేనని షైనింగ్ స్టార్స్ విద్యార్థులు నిరూపించారు. "ఇది కేవలం ప్రారంభమేనని... విద్యార్థులు తమ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య కోసం అడుగులు వేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు, వసతులు కల్పిస్తోందన్నారు. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు ఆర్థికంగా సహకారం అందించేలా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకుని ఆకాశమే హద్దుగా చేసుకుని కలలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేజీ నుండి పీజీ వరకు ప్రణాళికతో సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యా సంస్థలలో స్టార్ రేటింగ్‌ను అమలు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్కిల్ డవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని దేశంలోనే స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షైనింగ్ అవార్డులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని ఉన్నత విద్యను చదవాలన్న లక్ష్యాన్ని ప్రేరేపిస్తుందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. గతంలో విద్య రంగం మూడవ స్థానంలో ఉండే రాష్ట్రం పాలకుల విధానాల వలన 19వ స్థానానికి దిగజారిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గాడితప్పిన విద్య వ్యవస్థను దారిలో పెట్టేందుకు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశోధనాత్మక దృష్టితో ఆలోచన చేయాలన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగేందుకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం అవసరమన్నారు. రాష్ట్ర ఘనతను దేశ విదేశాలలో చాటి చెప్పే విధంగా విద్యార్థులు మేధో సంపదను పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికైన 131 మంది పదవ తరగతి విద్యార్థులు, 43 మంది ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు, షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మార్కులు సాధించడం వెనక అహర్నిశలు కృషి చేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట డైరెక్టర్ జి. ఉమామహేశ్వరరావు, షైనింగ్ స్టార్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీవీ చర్చలో మహిళలపై.. అసభ్య విమర్శలు

- యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు
- సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం
- మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



**విజయవాడ, జూన్9 (నినాదం న్యూస్):** టీవీ చర్చలో అమరావతి మహిళలను వేశ్యలుతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

## చర్చలో అమరావతి ప్రస్తావన ఎందుకు?

- ఇదంతా ముందస్తు వ్యూహం ప్రకారమేనా
- ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్



**విజయవాడ, జూన్9 (నినాదం న్యూస్):** న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎవరినీ క్షమాపణ కోరలేదని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ తెలిపారు. టీవీ చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా మాట్లాడా రని, ముందస్తు వ్యూహం ప్రకారమే ఇలా అన్నట్లు అనిపిస్తోందని అన్నారు. చర్చలో ఇలాంటి విషయాలను దూరంగా పెట్టాలని, అలా మాట్లాడే వారి వ్యాఖ్యలను ఖండించాల్సి ఉందన్నారు. కానీ అలా జరగలేదన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి మాట్లాడారు. ఎక్కడో కథనం రావడం.. దానిని కావాలని చర్చలో ప్రస్తావించడం చూశాం. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అనిపిస్తోంది. ఈ వ్యాఖ్యలతో కొందరికి బాధ కలిగి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ ఛానల్‌ను నడుపుతున్న యాజమాన్యం ఎవరో అందరికీ తెలుసు. ఇంత చౌకబారు జర్నలిజం ఎందుకు వచ్చిందో ఆలోచించాలి. వారి పార్టీ అజెండా కోసం ఈ ఫ్లాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నారు. ఆంగ్లపత్రిక కథనంలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. చర్చలో ఆ సందర్భాన్ని ఎందుకు జోడించారో వివరణ ఇవ్వాలి. రాజకీయాలు జోడించాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆలపాటి పేర్కొన్నారు.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసు

- పిఎస్సార్ బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు



**అమరావతి, జూన్9(నినాదం న్యూస్):** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాక్ ఇచ్చింది.. పీఎస్సార్ ఆంజనేయులు దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)లో అవకతవకల కేసులో పీఎస్సార్, ధాత్రి మధు.. దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు- ధాత్రి మధు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్టు- ప్రకటించింది.. అయితే, అనారోగ్య కారణాలు ఉంటే.. రెండు వారాల మధ్యంతర బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని పీఎస్సార్ ఆంజనేయులుకు ఏపీ హైకోర్టు సూచించింది.. కాగా, ముంబై సినీ నటి కాదంబరి జత్వానీ కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. ఈ కేసులో పీఎస్సార్ ఆంజనేయులుకు 36 రోజుల జ్యుడిషియల్ కస్టడీ తర్వాత బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు.. ఆరోపణల్లో తీవ్రత, దర్యాప్తు పురోగతి, ముగిసిన పోలీసు కస్టడీ, కేసులో పిటిషనర్ పాత్ర తదితరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పీఎస్సార్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు- పేర్కొంది.. అయితే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా పత్రాల డిజిటల్ మూల్యాంకనం కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులుకు ఇప్పటికే హైకోర్టు బెయిల్ తిరస్కరించగా.. ఈ రోజు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల, జూన్9(నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



## అరాచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

- జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం
- చర్చలో వక్తల అభిప్రాయాలకు, యాంకర్‌కు సంబంధం లేదు
- వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు



**అమరావతి, జూన్9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

## జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

- విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు

**విజయవాడ, జూన్9(నినాదం న్యూస్):** విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా ధూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పుకొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని..కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న భారతిరెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు.

## అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు

- రెండు నెలల్లో వాట్సాప్ ద్వారా ఇక అన్ని సేవలు
- స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు

**అమరావతి, జూన్9(నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె-క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ- సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు అస్వస్థత

- మూలపెద్దమ్మ దేవరలో కళ్లు తిరిగి పడిపోయిన అఖిల

**నంద్యాల, జూన్9(నినాదం న్యూస్):** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నె జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

## మహిళలను కించపరిచేలా చర్చలా?

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**చిత్తూరు, జూన్9(నినాదం న్యూస్):** అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆమె చిత్తూరులో మీడియాతో మాట్లాడారు. రాజధానికి వ్యతిరేకంగా సాక్షి ఛానల్‌లో మాట్లాడటం అవమానకరమన్నారు. మహిళలను అవమానించడంపై జగన్ క్షమాపణ కోరితే సంతోషిస్తానని తెలిపారు. సాక్షి పత్రిక, ఛానెల్ ప్రజాసమస్యల్ని విస్మరించి వైకాపాకు ప్రచారం చేస్తున్నాయని, ప్రజా సమస్యల్ని విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో క్షమాపణలు చెప్పడం వైఎస్ భారతీరెడ్డి బాధ్యత అని షర్మిల స్పష్టం చేశారు. వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పడంలో తప్పులేదన్నారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడిన ఏ మాట కూడా క్షమించరానిదని ఆమె అభిప్రాయపడ్డారు. అమరావతిపై వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఏపీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మోదీ అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో ఒక్క విభజన హామీ అమలుపై ఒక్కరు కూడా పోరాటం చేయలేదని చెప్పారు.

### పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి
## అమీత్ షాను ఆహ్వానించిన ఎంపి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్) : పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి హోం మంత్రి అమీత్ షాను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అరవింద్, జాతీయ పసుపు బోర్డు చైర్‌పర్సన్ పల్లె గంగా రెడ్డిలో కలిసి న్యూఢిల్లీలో ఆహ్వానించారు. కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారని ఎంపీ అరవింద్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్ షా జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. ఇది భారతదేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ, ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీక అని తెలిపారు. దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మనస్ఫూర్తిగా అంగీకరిం చడం సంతోషకరమన్నారు. నిజామాబాద్‌లో బోర్డు, దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, రైతుల గొంతును గౌరవించడానికి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాగ్దానాలను దృఢ సంకల్పం, సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఖచ్చితమైన తేదీ, సమయాన్ని ప్రకటిస్తామని తెలిపారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

**అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**
**రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు**





ఖమ్మం, జూన్, 09(నినాదం న్యూస్): పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో లిమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. 81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. కార్యక్రమంలో లిరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి
**సీతారామ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేసి సాగు నీరు అందించాలి**
**బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**



దమ్మపేట, జూన్ 9(నినాదం న్యూస్): జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాను సారం దమ్మపేట మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు సాగునీరు త్వరగా అందించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక మండల తహసిల్దార్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం సీతారామ ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి వచ్చి హంగు ఆర్భాటంతో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగు నీరు అందించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా త్వరగా జిల్లాకు సాగు నీరు అందించాలని లేనిచో ఆరు గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు జిల్లాలో మంత్రుల పర్యటనలు అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఇది ఇలాగే కొనసాగితే జిల్లా రైతుల సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ దశలవారీగా ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య కమంలో నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, సీనియర్ నాయకులు దారా యుగంధర్, రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మణరావు, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు సత్య, పాశం ప్రసాద్, పాకనాటి శ్రీను, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక సందర్శించిన రవి బాబు



వైరా, జూన్ 9 (నినాదం న్యూస్) ఖమ్మం ఇంటర్ విద్య అధికారి రవి బాబు సోమవారం స్థానిక వైరా మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి అధ్యాపకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ - టీచింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల అడ్మిషన్ పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని,ప్రతి అధ్యాపకుడు ప్రతి హైస్కూల్ కు ఒక నోడల్ ఆఫీసర్గా వ్యవహరిస్తూ, మండల విద్యాధికారి మరియు హైస్కూలుతో సమన్వయం చేస్తూ పదో తరగతి పాసైన విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చదువులు కొనసాగిచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న అవకాశాలను ప్రతి పేరెంట్కుతెలియజేయాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల ను రక్షించుకునే బాధ్యత అధ్యాపకులకు ఉందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి పాటుపడే దాతలు గురించి తెలుసుకొని వారి సహకారంతో కళాశాల అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అడ్మిషన్ పెంచడంతోపాటు, విద్యార్థులకి కల్చరల్, ఆటలు, కాంపిటేటివ్ స్కిల్స్ కు సంబంధించిన విషయాలను అధ్యాపకులు బోధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం అధ్యాపకుడి పై ఉందని తెలిపారు. విద్యార్థులకు కనుగుణంగా గ్రామాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు వచ్చేటట్టు తన వంతు సహకారంగా సంబంధిత డిపో మేనేజర్ తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి అనేక మంచి సూచనలు ఇచ్చిన డి ఐ ఈ ఓ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

## కోటగల్లిలో బడిబాట



నిజామాబాద్ ప్రతినిధి,జూన్ 9 (నినాదం న్యూస్):బడిబాట కార్యక్రమం లో భాగంగా 4వ రోజు సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోటగల్లి (శంకర్ భవన్) పాఠశాల పరిధిలోని బడి ఈడు, డ్రాప్ అవుట్, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికి సందర్శించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అంగన్వాడి టీచర్ సహకారంతో ముగ్గురు పిల్లలను గుర్తించి, తర్వాత ఇందిరా చౌక్, భగత్ సింగ్ చౌక్ లో ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపాలని ఫ్లెక్సీ ప్రదర్శించి కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. స్పందించిన తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్న, లక్ష్మి, మమత, ము కుంద్, సంతోష్, నందిని, ఎండిఎం ఇంచార్జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మణుగూరు జూన్ 9 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మం డలంలో అమ్మగారి పెల్లి వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీరును స్థానిక ప్రాం తానికి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ, మణుగూరు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం ముట్టడిం చారు.బిఆర్ఎస్ పార్టీ నేతలు మాటా డుతూ కేసీఆర్ హయాంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీటిని పినపాక నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు వ్యవసాయానికి సాగునీరు అందించా లని వారి డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలతో గోదావరి నదిపై నిర్మిం చిన సీతారామ ప్రాజెక్టు చుక్క నీరు కూడా స్థానిక ప్రాంతాలకు రాకపోవడం కనీసం త్రాగునీరు కూడా సరఫరా చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆ పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నటువంటి డిజైను మార్పులు చేస్తూ స్థానిక ప్రాంతాలకు చుక్కనీరు అందించకుండా సుదీర్ఘ ప్రాంతాలకు తరలించుకొనిపోవడం చాలా అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టు డిజైన్ రూపకల్పనలో భారీ మార్పులు తీసుకుని వచ్చి స్థానిక ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేయటం చట్టవిరుద్ధమని వారు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు చివరి దశ నిర్మాణంలో నిలిచిపోయిన పనులను కాంగ్రెస్ పార్టీ పూర్తి చేయకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వారు విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టు ఏ విధంగా ఉందో అదేవిధంగా ఉందే తప్ప?కాంగ్రెస్ పార్టీ మాటల తూటాలతో ప్రజలను బురిడీ కొట్టించి వాస్తవ దిశలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకపోవడం చాలా బాధాకరమని వారు విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు సాగునీరును ఖమ్మం జిల్లా సత్తుపల్లి కల్లూరు ఏన్కూరు ప్రాంతాలకు తరలించకపోతున్నారు తప్ప స్థానికంగా ఉన్న పినపాక నియోజకవర్గం లో ఏ మండలానికి గాని ఏ గ్రామానికి గాని చుక్క నీరు అందించడం లేదని వారు విమర్శించారు. ప్రాజెక్టుకి భూములు ఇచ్చి సహకరించిన రైతులకు కూడా సరైన నష్టపరిహారం చెల్లించకుండా కనీసం సాగునీరు త్రాగునీరు కూడా అందించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని వారిమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణిని పరిగణలోకి తీసుకొని పినపాక నియోజకవర్గం లో అశ్వాపురం మణుగూరు అలాగే ఇల్లెందు మండలానికి కూడా సీతారామ ప్రాజెక్టు నీరును సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి
**- కార్పొరేటర్ శ్రావణి సుధాకర్**

ఖమ్మం,జూన్ 9(నినాదం న్యూస్): బడి వయసు గల పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని ,ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేయాలని ఎస్ సి డి డి కసాల సత్యనారాయణ, 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ పేర్కొన్నారు . సోమవారం వేణుగోపాలనగర్ 55వ డివిజన్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ,పాఠ్య పుస్తకాలు ,క్రీడలు ,క్రమశిక్షణ ,సహపాఠ్యఅంశాలు ,తదితర సదుపాయాలు ఉంటాయని తెలిపారు .అదేవిధంగా రెండు జతల యూనిఫాం ,ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ,రాగి జావా మొదలైన సౌకర్యాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో బాలికా సంరక్షణ కమిటీ చైర్పర్సన్ జి భారతి రాణి, ఏ ఏ పీ సి చైర్పర్సన్ జి గోపి కుమారి, NSC హైస్కూల్ ఉపాధ్యాయులు , పి యు ఆర్ టి జిల్లాఅధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు వైవి,పూనాటి వెంకటేశ్వర్లు,



వేణుగోపాలనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు ,జి జ్యోతి ,అంగన్వాడీ సిబ్బంది సత్యవతి ,వెంకటలక్ష్మి ,వేణుగోపాల నగర్ యూత్ కుమార్,ప్రసాద్ ,రమేష్ , పుల్లారావు,నవీన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో సుదర్శన్ రెడ్డి
# అనుచరుల కలకలం
**31 మంది టీపీసీసీ అధ్యక్షుడికి రాజీనామా లేఖ**



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్): బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవ డంతో పార్టీలో రాజీనా మాల పర్వం మొద లైంది. సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడానికి నిరసిస్తూ బోధన్ నియోజక వర్గానికి చెందిన సుదర్శన్ రెడ్డి అనుచర వర్గం 31 మంది ఉత్తమ పార్టీ పదవులతో పాటు, వివిధ పదవులకు రాజీనామా చేస్తూ లేఖ విడుదల చేశారు. తమ రాజీనా మాలను ఆమోదించాలంటూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు లేఖను సోమవారం పంపించారు. సుదర్శన్‌రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలలోపు మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్ నియోజకవర్గం లో పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ లేఖ టిపిసిసి అధ్యక్షుడికి చేరడంతో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు ఊపం దుకున్నాయి.ఈలేఖ బహిర్గతం కావ డంతో కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది. రెండవ విడత మంత్రి వర్గ విస్తరణతో జిల్లా కాంగ్రెస్ పార్టీలో సుదర్శన్ రెడ్డి అనుచరుల చిచ్చు పార్టీ హై కమాండ్ తలనొప్పి వ్యవహారంగా తయారైంది.

## ఎస్టీలకు సముచిత స్థానం కల్పించండి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బంజారా, లంబడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకు న్నారు అనీ అదేవిధంగా ఎస్టీలను క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించలేక పోతున్నారు అనీ ఇప్పటికైనా ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించి కొరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడా నికి ఎస్టీలు వెన్నుదన్నుగా నిలిచారని, రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. డిప్యూటీ పదవులు కాకుండా క్యాబినెట్లో పదవులు కేటాయించి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. మేము ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ నాయకు లమే అని, మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు అని, మేము కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అం డదండలగానే ఉన్నామని, ఉంటామని, బంజా రాలకు సరైన హోదా కల్పించి మా సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో రాజు నాయక్, మోహన్ నాయక్, కైలాస్ నాయక్‌లు పాల్గొన్నారు.

## నేడు తీన్మార్ మల్లన్న ఖమ్మం రాక
**బీసీ రిజర్వేషన్**
**బహుజన రాజ్యాధికార సదస్సు**



ఖమ్మం జూన్ 9 (నినాదం న్యూస్): ఖమ్మంలోని ఎంబి గార్డెన్ లో నేడు జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు బహుజన పొలిటికల్ సెంటర్ నేత, పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడగంటి రాంబాబు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేలసంవత్సరాలుగా కులం ఆధారంగా వచ్చిన పేదరి కం సామాజిక అసమానతలను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జనాభా ప్రాతిపదికన రావాల్సిన రాజకీయ, ఆర్థిక ,సామాజిక వాటాల కోసం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దక్కాల్సిన వాటాలను దక్కించుకోవడం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిసి చైతన్యాన్ని ప్రదర్శించే దిశగా రాజకీయాలకు అతీతంగా జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం బైపాస్ రోడ్డు ఎఫ్ సిఐ గోడం పక్కన ఉన్న ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నేడు మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సదస్సును విజయవంతం చేయాలని అందుకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతుండగా గౌరవ విశిష్ట అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హైకోర్టు జడ్జి, బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డ .రాజారాం యాదవ్, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాధవ్, రజిని కుమార్, సుంకర శ్రీను, కూరాకుల నాగభూషణం, జానయ్య యాదవ్, పసుపులేటి నాసరయ్య తో పాటు పలువురు వక్తలు ఈ సభలో ప్రసంగించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పసుపులేటి నాసరయ్య, పాల్వంచ రామారావు, పెళ్లూరి విజయ్ కుమార్, లింగన బోయిన లక్ష్మణ్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, టీవీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి
### ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా జూన్ 9 (నినాదం న్యూస్) : నియోజకవర్గంలోని వైరా మండలంలో వైరా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంపై గొల్లపూడి, గన్నవరం, ఖానాపురం, కొండకూడిమ మరియు రెబ్బవరం, తాటిపూడి గ్రామాలలో జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. పార్టీ నిర్మాణం అనేది చాలా ముఖ్యం ప్రతి గ్రామం నుంచి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమితులైనవారు కంకణ బద్ధులై పార్టీ నిర్మాణం కోసం కృషి చేయాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని దాని అభివృద్ధికి ఈ సందర్భంగా తెలియజేస్తుంది.అదే విధంగా రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడ్డదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాలా దీశగా పరిపాలన సాగించాలని ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత ఒక పక్క సంక్షేమాన్ని మరోపక్క అభివృద్ధిని రెండు కళ్ళలాగా ముందుకు సాగిస్తూ పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమాన్ని బిఆర్ఎస్, బిజెపి. ప్రచార చేస్తుందన్నారు. అదేవిధంగా వైరా నియోజక వర్గాలు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంకా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్నాయని తెలిపారు. అనంతరం గ్రామాలలో జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! అభియాన్ పాదయాత్రలకు పాల్గొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం బిజెపి నిరంకుశ పాలనకు తరమ గీతం పాడాలని అభియాన్ పాదయాత్రలో పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో మోడీకి బుద్ధి చెప్పాలని. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయటానికి ప్రతిఒక్కరు కంకణ భక్తుడే పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంపై జరిగిన సమావేశాలలో పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు.అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులకు పార్టీ నిర్మాణంపై పలు సూచనలు పార్టీ నిర్మా ణంలో ప్రతి కార్యకర్త కంకణ భద్రత పనిచే యాలని ఇప్పుడు పార్టీ నిర్మాణంలో గ్రామ స్థాయి నుంచి బూతు స్థాయిలో గ్రామ శాఖ అధ్యక్షులు నియమించే ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క గ్రామ శాఖ అధ్యక్షుడు ఆ గ్రామం నుంచి పార్టీ బలోపేతా నికి అక్కడినుంచి అక్కడున్న గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కార దిశగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను పార్టీకి దగ్గర చేయా లని గ్రామ శాఖ నాయకులకు వివరించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ వారికి నియమక పత్రాలు అందిం చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గొల్లపూడి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షు లుగా షేక్ సైదా, గన్నవర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఖానాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా షేక్ ఆలీ సాహెబ్, కొండకుడిమ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా దార జాకోబ్, రెబ్బవరం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులుగా తాటిపూడి గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రాలు అందించినారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు టిపిసిసికార్యదర్శి నూతి సత్యనారాయణ, జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మాజి రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మచ్చా బుజ్జి, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పొట్లపల్లి శ్రీను, పాలేటి నరసింహా రావు, శ్రీరామనేని తిరుపతిరావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు యన్నం వెంకట కోటిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, యరమాల కోటి రెడ్డి, మేడూరి రామరావు, షేక్ సైదా, సతీష్, వెంకటప్పయ్య, వన్నవరపు కొండలు, షేక్ రఫీ, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి
**పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం**



ఖమ్మం, జూన్, 09 (నినాదం న్యూస్): విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డీఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీస్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024లో 40 అడుగుల వరద వచ్చిందన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి. ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్లను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టీ మేటిరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు.ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు. కొత్తగూడెం 6వ బేటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూలి98మందివరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామ న్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**• బడిబాట కరపత్రం ఆవిష్కరణ**



**మహాముత్తారం జూన్ 09, (నినాదం న్యూస్):** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ మండల రవీందర్ రెడ్డిలు కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మారుతున్న కాలానికి అనుకూలంగా విద్యలో మెళుకువలు నేర్పుతూ విద్య బోధించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని వారు కోరారు. కార్యక్రమంలో వివో శైలజా నాయకులు లింగమల్ల దుర్గయ్య, ముక్కెర రాజమల్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్, ఉపాధ్యాయులు అపర్ణ, శారద, అనిల్, రాంసింగ్, దేవ్ సింగ్, సంపత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరి జల వికాస పథకంతో గిరిజన అభివృద్ధి

**• కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ ప్రతినిధి జూన్9 (నినాదం న్యూస్):** వినియోగం లేకుండా, రైతుపై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సౌర గిరి జల వికాస సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరిజల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాలలోని 14 మండలాలలోఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. గుర్తించిన ఈ 14 మండలాల్లో సుమారు 6800 మంది గిరిజనులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి గుర్తించడం జరిగిందనది. ఈ పథకం కింద బోర్ మోటార్ ని ఏర్పాటు చేసి సోలార్ ద్వారా విద్యుత్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒక యూనిట్ కు 6 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన, రెండున్నర ఎకరాల పొలం ఉన్న గిరిజన రైతులకు సోలార్ యూనిట్ ను ఇవ్వడం జరుగుతుందని, మొదటి సంవత్సరం జిల్లాలో 270 మంది గిరిజనులకు ఈ పథకం





అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు .జిల్లా స్థాయి కమిటీలో పూర్తిగా చర్చించిన మీదట కార్యచరణ ప్రణాళికను రూపొందించి మండల స్థాయిలో ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత మండల ప్రత్యేక అధికారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టిఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు.

ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిర సౌర గిరి జల వికాస పథకం పై ఆమె సమీక్షించారు. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా అధికారులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం

- **పార్టీకి సేవ చేసిన వారికి పదవులు**
- **పార్టీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పక్కకు తప్పించడమే**
- **డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించేందుకు పూర్తి స్థాయి ప్రక్షాళన అవసరమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. సోమవారం రోజున హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "రానున్న రోజుల్లో పార్టీ కోసం నిజంగా కష్టపడిన వారికే బాధ్యతలు, పదవులు లభిస్తాయి. నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారిని ప్రోత్సహించడమే నా ప్రధాన లక్ష్యం. వారికోసం భారీగా బహుమతులు కూడా ప్రకటిస్తాను," అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణను పాటించడమే ముఖ్యమని స్పష్టం చేసిన ఆయన, వ్యతిరేక స్వరాలు వినిపిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. "ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం లభించాల్సిందే. అయితే, పదవుల్లో ఉన్నప్పటికీ కార్యకలాపాల్లో ఆసక్తి చూపని వారిని పక్కకు తప్పించడం తప్పదని" స్పష్టంగా చెప్పారు. తనపై వ్యక్తిగతంగా నష్టం చేసిన వారిని పరిగణనలోకి తీసుకోనన్న ఆయన, పార్టీకి నష్టం కలిగించే చర్యలను మాత్రం ఏ మాత్రం ఉపేక్షించబోనని హెచ్చరించారు. కాగా 10 ఏళ్లలో ఎన్నో కష్టనష్టాలకు,అక్రమ కేసులకు ఒరుచుకొని నిలబడినామని నాయకులు కాస్త ఓపిక పడితే పదవులు వస్తాయని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో పీసీసీ సభ్యులు,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, డివిజన్ అధ్యక్షులు బూత్ స్థాయి కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ



**నర్సంపేట, జూన్ 9(నినాదం):** స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ వలన సంఘాల్లో సభ్యులకు ఎంతగానో మేలు జరుగుతున్నదని సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు.దుగ్గొండి మండల కేంద్రంలో గల దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన ఆ సమితి 12 వ వార్షిక మహాసభ కార్యాలయం ఆవరణలో జరిగింది.సమితి పరిధిలోని దుగ్గొండి,చంద్రయ్యపల్లి, దేశాయిపల్లి, రేబల్లె,వెంకటాపురం,నేరేడుపల్లి, వసంతాపురం,ప్రగతిసింగారం, అక్కంపేట అనే 10 సంఘాలు ఉండగా మొత్తం 4382 మంది సభ్యులు కాగా మొత్తం రూ.10 కోట్ల నిధులు ఉన్నాయి.సమితి నిర్వహణ పట్ల స్థితిగతులు,అభివృద్ధి పట్ల చర్చించుకున్నారు.ఈ నేపథ్యంలో 2024-25 వార్షిక నివేదికను అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,గణకులు పోలోజు రమణాచారిలు చదివి ప్రవేశపెట్టారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న సహకార వికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాల్లో సహకార సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు మంచిన నడిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉద్దేశ్యంతో సహకార వికాస సంస్థ ఏర్పాటు చేయగా నేడు స్వకృషి ఉద్యమం వజయవంతంగా నడుస్తున్నాయనీ తెలియజేశారు. 1995 చట్టం ద్వారానే రాజకీయ పార్టీలకతీతంగా సహవికాస సంస్థ సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. సహకార ఉద్యమంలో 54 సమితిలు ఉండగా సేవా దృక్పథంతో నిర్వహణలో ఉన్నాయని తెలిపారు.సిడిఎఫ్ ధర్మకర్తల మండలి ప్రతినిధి దర్మవతి మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు కందికొండ రవీందర్,సంఘాల అధ్యక్షులు,సమితి పాలకవర్గ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, మోతుకూరి ప్రభాకర్,పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి,బట్టి బక్కయ్య,పొగాకు రమేష్ గౌడ్,వేములపల్లి బాబు,పెండ్యాల మల్లేశం,రాయరాకుల రమేష్,ప్రేమ్ సాగర్,ఆయా సంఘాల ఉపాధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు,గణకులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడికి వరిని ముందుగా సాగుచేయాలి

**• అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి**



**నర్సంపేట, జూన్ 9(నినాదం):** మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో సోమవారం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, బీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ మాట్లాడుతూ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ గారు ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మలహల్‌రావు వర్ధంతి వేడుకలు



**మల్హర్, జూన్ 09 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర మలహర్రావు రావు గారి 36 వ వర్ధంతి సందర్భంగా మల్హర్ మండల కొయ్యూరు సెంటర్లో గల ఆయన విగ్రహానికి మాజీ జె డ్పి టి సి గోనె శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో పూలమాల వేసి వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ ఆనాడు చీకటి రోజులను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని తెలుపుతూ నూతన గ్రామాలను నెలకొల్పి వాటికి విద్యుత్ సౌకర్యం అందించడంలో ఆయన కృషి ఎంతో అమోఘమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జె డ్పి టి సి గోనె శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మండల నాయకులు తాజుద్దీన్ వాల యాదగిరిరావు, తొగరి శ్రీనివాస్, ఎల్ పి హెచ్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆజ్మీర సమ్మయ్య నాయక్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, నాయకపోడు సంఘం జిల్లా కార్యదర్శి గుంటి రమేష్, తాడిచర్ల ఎంపిటిసి సభ్యులు రావుల కల్పన మొగిలి, మాజీ సర్పంచులు శనిగరం రమేష్, అద్దూరి కుమారస్వామి, బుడిద మల్లేష్, మార్కెట్ కమిటీ మరియు సింగల్ విండో మాజీ డైరెక్టర్లు. సుంకు రాము . రామారావు. హరిప్రసాద్ దేవర్నేని రాజేశ్వరరావు, మల్కా రాజేశ్వరరావు,నాయకులు పంచిక మల్లేష్ ,మండల సోషల్ మీడియా ఇన్చార్జ అక్కినవేని సుమన్,మాజి ఉప సర్పంచులు తోట రాజేశ్వరరావు, శ్రీశైలం వివిధ గ్రామాల అధ్యక్షులు పురుషోత్తం రావు ,మధుసూదన్ రావు, నారా రమేష్, పులి రామన్న పంతకాని వెంకట్రాజమ్, వేల్పుల లక్ష్మణ్,సినియర్ నాయకులు రాజు, గుంటి బాపు, మంతని సమ్మయ్య, లచ్చయ్య, తిరుపతి, రఘువరన్, శ్రీనాథ్, రాజు, మధు, సమ్మయ్య, శ్రీకాంత్, సమ్మయ్య, శ్రీకాంత్ మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**• సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ**



**నర్సంపేట, జూన్ 9(నినాదం):** భారత రాజ్యాంగాన్ని, వాటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు. సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సోమవారం 4వ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదన్నారు.బడా బూర్జువా పెట్టుబడిదారులకు,కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు,స్వాతంత్ర ఫలాలు అందాయని పేర్కొన్నారు. వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ,బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం ఒకే పార్టీ గా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్నీ కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలని చెప్పారు. కులం పేరుతో దళితులపైన, దాడులు కొనసాగుతున్నాయని, అంటరానితనం ఇంకా నిర్మూలన కాలేదని, అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని, దానికోసం పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమవుతున్నారని, భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడంతో, రిజర్వేషన్ల ఉపయోగం లేకుండా పోతుందన్నారు.ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను కల్పిస్తే ఆ రిజర్వేషన్లను తొలగించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని, దాని సాధనకై ఉద్యమించాలని, రాజ్యాం గ నిర్మాత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలనీ సాంబశివ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు,కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ఎండీ బషీర్, బోళ్ల సాంబయ్య, వి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట, రెవెన్యూ సదస్సులు

**• తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద**



**నర్సంపేట, జూన్ 9(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెస్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని కలెక్టర్ సత్య శారద ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

**రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్**

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

కన్నారావుపేట, నందిగామలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సోమవారం సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ, తహసిల్దార్, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జూన్ 9(నినాదం):** నర్సంపేట పట్టణంలోని 2,16, 22వ డివిజన్లో ఇందిరమ్మ ఇంటికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నిలువ నీడనిచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు.నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న మద్దెల రామ వెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించడం జరిగింది.అనంతరం 2 వ వార్డ్ లో బీరన్న గుడి నిర్మాణం కోసం భూమి పూజ ఎమ్మెల్యే దొంతి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు మాజీ కౌన్సిలర్లు, 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ మహిళా నాయకులుకాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సారంగం గౌడ్, వేముల సారంగం గౌడ్, దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు కమిటీ సభ్యులు తో గరు దేవేందర్, జీజుల కార్తీక్, ఎండి వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన వాహనాలను పట్టించుకోరా..?

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో రెండు వాహనాలు శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఈ వాహనాలు మూలనపడి ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తృప్పు పడుతున్న ఈ వాహనాల గురించి పట్టించుకునే వారు లేరనే విమర్శలు ఉన్నాయి. పనికిరాని వాహనాలను స్క్రాప్ కు వేస్తే ప్రభుత్వానికి కొంతైనా ఆదాయం వస్తుందని, లేదంటే శిథిలావస్థకు చేరిన వాహనాలు ఎందుకు పనికిరాకుండా పోతాయని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పశు సంవర్ధక శాఖ జిల్లా కార్యాలయం ఆవరణలో రెండు వాహనాలు

శిథిలావస్థలో ఉండడంతో వచ్చి పోయేవారు కనీసం స్క్రాప్ కు వేసిన డబ్బులు ప్రభుత్వానికి వస్తాయని అంటున్నారు. ఈ విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా రెండు వాహనాలు పనికిరావని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులకు, జిల్లా రవాణా శాఖ అధికారులకు లెటర్ పెట్టడం జరిగిందని చెప్పారు. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**అల్వాల్, జూన్ 9 (నినాదం న్యూస్):** ఇటీవల జిహెచ్ఎంసి అల్వాల్ మరియు మల్కాజ్గిరి సర్కిలలో ఎస్ఎఫ్ఐ ఉద్యోగి నాగరాజు అకాల మృతి చెందడం జరిగింది ఈ వార్త తెలిసిన తర్వాత మన గౌరవనీయులు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి కుటుంబానికి ఐదు లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగింది మరియు వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజేంద్రనాథ్ , ప్రేమ్ కుమార్ ,పిసిసి డెలిగేట్ ఆర్ చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అల్వాల్ నిమ్మ అశోక్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మల్కాజ్గిరి వెంకటేష్ యాదవ్, మల్కాజ్గిరి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కె శ్రీనివాస్, జీ కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం, బాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 9( నినాదం న్యూస్):** బాధితులకు సత్వర న్యాయ పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి కే నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.


## రండి పిల్లలు.. మన సింగారం బడికి




**నూతనకల్, జూన్ 9 నినాదం న్యూస్:** రండి పిల్లలు..మన ఊరు..మన బడి.... గ్రామ,తండాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ విద్యార్థులు ప్రవేశాలను పొందేలా కృషి చేస్తున్నారు. తాళ్ళసింగారం ఉపాధ్యాయులు... హెచ్ఎం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ... సర్కార్ బడుల్లో సురక్షితులైన ఉపాధ్యాయులు విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం ఉంటాయని అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను మన పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు,వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగి జావా వంటి పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి మన పాఠశాల దోహదపడుతాయని గుడి,మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఐక్యమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమవ్వాలని కోరారు.గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రైవేటు వద్దు- మన సర్కార్ బడి ముద్దు మన పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించాలని ఉపాధ్యాయులతో కలిసి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ ,లేబరేటరీలతో పాటు ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ ,నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందిస్తున్నట్లు తెలిపారు.పిల్లల మానసిక ఆరోగ్యం,వ్యక్తిగత వికాసానికి అనువుగా మా బడి రూపుదిద్దుకుంటున్నామని అన్నారు.

## ఎస్టీ సామాజిక వర్గానికి దక్కిన అరుదైన గౌరవం

**• యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్‌నాయక్**



**డోర్నకల్/మరిపెడ, జూన్ 09 (నినాదం న్యూస్):** ఎస్టీ సామాజిక వర్గం నుండి తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానం లో డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అవకాశం కల్పించినందుగాను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మానుకోట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రామచంద్రు నాయక్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ అన్నారని యువజన నాయకుడు విజయ్ నాయక్ అన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గానికి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నాచారం, జూన్ 9 ( నినాదం న్యూస్ ) : తహసిల్దార్ సుచరిత తో కలిసి చర్లపల్లి డివిజన్ నుండి 22 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.

## ఈవిఎం వివిప్యాడ్ వేర్ హౌస్

- గోడౌన్ తనిఖీచేసిన ఎలక్ట్రోల్ అధికారి సుదర్శన్



మేడ్చల్ మల్కాజిగిరి, జూన్09,(నినాదం న్యూస్): జిల్లా ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ, జిల్లా ఎన్నికల అధికారి, పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్ హౌజ్ సీల్ తెరిచి గోడౌన్ లోని ఈవిఎం, వివిప్యాడ్ లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లను భద్రపరిచిన పెట్టెలను తెరిచి పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లకు సంబంధించి భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సిఈఓకు వివరించారు. తనిఖీ అనంతరం వారి సమక్షంలోనే గోడౌన్ తాళం వేసి సీల్ చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి పూలమొక్కతో సిఈఓకు స్వాగతం పలికారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### నేడు పదవ తరగతి ప్రతిభావంతులకు..

# నగదు పురస్కారాల పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జూన్ 9 (నినాదం న్యూస్): ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక స్థైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు.. పరీక్ష సామాగ్రి సైతం అందించడం జరుగుతోందని తెలిపారు. అదే విధంగా.. ఫలితాల్లో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను సైతం ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.. విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు పాండురంగం రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతా..

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, జూన్ 9 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడుతన్నారు. నియోజకవర్గం ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీలకు గుర్తింపు

- బీసీ కుల గణన ఫలాలను వినియోగించుకుందాం
- నీలం మధు ముదిరాజ్
- శివనగర్‌లో ముదిరాజ్ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం





పటాన్‌చెరు, జూన్ 9 (నినాదం న్యూస్): బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ... సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,మాజీ ఎంపీటీసీ మహేష్,నీరుడి కృష్ణ, నర్సింలు,అశోక్,అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 70 ఫిర్యాదులు

- త్వరితగతిన చర్యలు తీసుకువాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్‌గిరి, జూన్09,(నినాదం న్యూస్): జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా సాగుతున్న ప్రజావాణి

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా ప్రజావాణి కార్యక్రమం సాగుతుందని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ ఐఏఎస్ హేమంత్ భోరడేతో కలిసి వి.జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం కనుక వరద ముంపు, సహాయక చర్యలు, తాగునీరు, విద్యుత్తు సరఫరాలో అంతరాయం, రహదారులపై నీరు నిలవడం, రోడ్లపై గుంతలు, మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, నాలాల పూడికతీత, ఇతరత్రా సమస్యలు ఉత్పన్నంకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.




అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. వర్షాకాలంలో ఎదురయ్యే అన్ని పరిస్థితులకు సన్నద్ధంగా ఉంటూ, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వాల పథకాలని

# చెప్పుకోవడం సిగ్గుచేటు

- ఎంపీ ఈటెల రాజేందర్

అల్వాల్, జూన్9(నినాదం న్యూస్): కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటని ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. నడిచే సిసి రోడ్డు, పారే మురికి కాలువ, పెరిగే మొక్కలు, తినే బియ్యం కేంద్ర ప్రభుత్వ పథకాలే అని,నిధులు మాత్రం కేంద్ర ప్రభుత్వాన్ని అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం అల్వాల్ పట్టణ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రోడ్లు, రైల్వే గేట్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణకు రైల్వే ట్రాక్ ల వద్ద ఆర్యూబీలు, ఆర్ఓబీలు, జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులు అని ఆయన తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధ తుర్కపల్లి బొల్లారం రైల్వే గేటు వద్ద, జనప్రియ హోమ్స్ వద్ద ప్రజల ఇబ్బందులను గుర్తించి ఆర్ యు బి నిర్మాణాల కోసం పార్లమెంట్ లో కొట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలుగా చేయడం జరిగిందని చెప్పుకోవడమే తప్ప నిధులు మాత్రం కేంద్ర ప్రభుత్వానివేనని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో, మేడ్చల్ జిల్లాలో వేలకోట్ల వ్యయంతో నిధులు మంజూరు చేయించి రైల్వే స్టేషన్ లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కెసిఆర్ గానీ రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు గానీ మేము చేశాం అని చెప్తారు కానీ, ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు పెడుతున్నామని ఒక్కరు చెప్పడం లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం నేను సేవకున్ని, మీ సేవ చేస్తున్నానని చెప్తున్నారు కానీ, నేనే చేశానని ఎక్కడ చెప్పిన సందర్భాలు లేవని ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, చింతల మాణిక్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మహిపాల్ రెడ్డి, గోపు రమణారెడ్డి, దండుగుల వెంకటేష్, శ్రీకాంత్ గౌడ్, అజయ్ రెడ్డి, మోయి సుజాత, కరుణశ్రీ, పద్మిని, సుజాత పాల్గొన్నారు.



## ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, జూన్ 9 (నినాదం న్యూస్): మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ డ్రైనేజీ అవుట్లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఒక కోటి 89 లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్లోని కౌకుర్ లో ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ లో డ్రైనేజీ అవుట్లెట్ లేకపోవడంతో ప్రతిరోజు డ్రైనేజీ నీరు రోడ్లపైన నిలవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్న విషయం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి ఇటీవల అధికారులు కాలనీవాసులతో కలిసి పర్యటించి పరిశీలించి దానికి శాశ్వత పరిష్కారానికి ఒక కోటి 89 లక్షల వ్యయంతో అంచనా వేయించి నిధులు మంజూరు చేయించి ఫార్చ్యూన్ ఎన్క్లేవ్ నుండి హరిప్రియ కాలనీ మీదుగా నాగిరెడ్డి కుంటకు చేరుకునే విధంగా బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ కాలనీవాసులు గౌతమ్, వినోద్ గౌడ్,



సీతారామరాజు, సోమోజీ, భుజంగరావు ,సంతోష్, రవికాంత్, పిట్టల శీనుబిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లడ్డు నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, హనుమాన్ చారి, తిరుపతయ్య, సతీష్, మల్లేష్,,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 19 లక్షల 85 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పటాన్‌చెరు, జూన్ 9 (నినాదం న్యూస్): నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 19 లక్షల 85 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, ప్రమోద్ గౌడ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్య పరిష్కరించేందుకు కృషి

- జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తమ వద్దకు తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి జగదీశ్వర్ గౌడ్ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మాదాపూర్, హాఫీజ్ పెట్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు, మంజీర పైప్ లైన్ రోడ్డు, నల్లగండ్ల చెరువు అభివృద్ధి, నాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ, హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని, డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

## అపరిశుభ్రతపై ప్రజావాణిలో ఫిర్యాదు




కుత్బుల్లాపూర్, జూన్ 9 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధ భరిత వాతావరణ ఏర్పడింది. పారిశుధ్య నివారణకు సూపర్వైజర్ లేక కాలనీ అపరిశుభ్రంగా తయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నది. శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు. దోమల మందు ఫాగింగ్, స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని ఫిర్యాదుల పేర్కొన్నారు. కాలనివాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ ను కోరగా వెంటనే ఎంట మాలజీ అధికారులను, సిబ్బందిని ఉప కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల జూన్ 09(నినాదం న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇల్లను లబ్ధి దారులకు కేటాయించాలని, సీపీఐం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జిల్లా హౌసింగ్ అధికారిని సూచించారు. రంగారెడ్డి జిల్లా హౌసింగ్ పీడీ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మొత్తం పూర్తి అయిందని కేవలం మంచినీటి సదుపాయం విద్యుత్ సరఫరా మాత్రమే మిగిలాయని వాటికి కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నిధులు కూడా మంజూరు చేశామని టెండర్లు కూడా పిలిచామని 10,15 రోజులలో మంచినీటి సదుపాయం విద్యుత్ సరఫరా కల్పించి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే కేటాయిస్తామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్‌కు హౌసింగ్ పీడీకి సిపిఎం నాయకులు అల్లి దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం గండిపేట్ మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్ కుమార్, మహిళా నాయకురాలు అరుంధ, నాయకులు రవి సతీష్ రాజు కమలమ్మ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది... ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది

- లబ్ధిదారుల కళ్లల్లో కనబడుతున్న ఆనందం
- ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.. లబ్ధిదారులు
- పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్





.జమ్మికుంట, జూన్ 9 (నినాదం న్యూస్) : తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గత ప్రభుత్వ హయాములో ఒక్కరికి కూడా ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 22,5,8 వ వార్డులలో ఇందిరమ్మ ఇల్లు పట్టా పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించగా వారి ఆహ్వానం మేరకు హాజరైన కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్ గౌడ్ జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సజ్జు హాజరై మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ గ్రామానికి వెళ్ళిన మొదట కనబడేది ఇందిరమ్మ ఇల్లు మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇల్లు ఇస్తానని మోసం చేసిందని పదేళ్లుగా వారు ఎదురు చూపులతోనే ఉన్నారని అన్నారు. పేద ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగానే అర్హులైన లబ్ధిదారులకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిందని వారి సొంతింటి కలను నిజం చేసిన ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి అండగా ఉండాలని మొదటి విడతలో ఇల్లు రానివారికి రెండవ విడతలో వస్తాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాతకాల ప్రవీణ్ చర్చలు శ్రీనివాస్ మొలుగూరి రమేష్ యాట్ల అశోక్ గుల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

.కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం....
దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరుతుందని మా కలలను నిజం చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఏఎంసి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి**



.జమ్మికుంట, జూన్ 9 (నినాదం న్యూస్) : పక్షపాతం లేకుండా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా సతీష్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ నియోజకవర్గం లో ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా పనిచేస్తుందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకే వస్తాయని కొంతమంది వ్యాఖ్యానించడం సిగ్గుచేటువని సతీష్ రెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త విజయగిరి రాజు కు ఇందిరమ్మ ఇల్లు వచ్చిన సందర్భంగా సోమవారం ఆయన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలో కచ్చితంగా ప్రభుత్వం పనిచేస్తుందని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరిన్ని అభివృద్ధి పనులు చేస్తుందని ప్రజలందరూ కూడా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని సదానందం లబ్ధిదారులు విజయగిరి రాజు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి



.జమ్మికుంట జూన్ 9 (నినాదం న్యూస్): భూ భారతి సమస్య ల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్ ను ప్రవేశపెట్టిందని దీనిపై గతంలోనే రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగా సోమవారం జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో భూ భారతి సదస్సులు నిర్వహించామని ఈ సదస్సుకు 161 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్, సత్యనారాయణ సర్వేర్ మనోజ్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్‌కు ఘన సన్మానం

- డాక్టర్ వృత్తి పవిత్రమైనది మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం
- సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డి



.జమ్మికుంట, జూన్ 9 (నినాదం న్యూస్): హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నల్ల నారాయణరెడ్డి ని తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డి ని హుజురాబాద్ పట్టణములోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య బీసీ సిటిజన్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న మాట్లాడుతూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు నల్ల నారాయణరెడ్డి సుపరిండెంట్ గా రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వైద్యో నారాయణ అనే విధంగా పనిచేస్తూ హాస్పిటల్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరినారు. వైద్య వృత్తి పవిత్రమైనదని వైద్యుడు దేవుడితో సమానమని అలాంటి వైద్య వృత్తిలో ఉంటూ పేద ప్రజలకు సేవ చేయడం అదృష్టమని వారు అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యులది ప్రధాన పాత్ర అని గుర్తిస్తూ వైద్యులందరూ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ సరి అయిన విధంగా తమ బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేసినారు. ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ గానే కాకుండా ఒక వైద్యాధికారిగా పనిచేస్తూ వైద్యులతో పాటు ప్రజలందరికీ ఆదర్శంగా ఉంటూ హుజూరాబాద్ ప్రాంతంలోని ప్రజల ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ ఉత్తమ వైద్యాధికారి గా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందని ఏరియా హాస్పిటల్ కి వచ్చే ప్రతి రోగి కి మెరుగైన వైద్య సేవలు అందించి వారికి అండగా ఉంటామని ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్ కోశాధికారి ఆకుల సదానందం కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ విలేకరులు ఇప్పకాయల సాగర్ రాఘవుల శ్రీనివాస్ ముషం రమేష్ పల్లె సతీష్ బీసీ నాయకులు సందుపట్ల సదానందం గరవేనా శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇవ్వండి

**-జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**



.జమ్మికుంట, జూన్ 9 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా వికలాంగులకు 6000 పెన్షన్ను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.ఆయన సోమవారం ఇల్లంద`కుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తున్న క్రమంలో ఎన్నికల సందర్భంగా వికలాంగులకు అదనంగా 2000 కలిపి 6000 పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పట్ల చిత్తశుద్ధి కలిగి 6 వేల రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

### డాక్టర్ భూంరెడ్డి మరణం బాధాకరం



.కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్) ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి మరణం బాధాకరం. తెలుగు రాష్ట్రాల్లో వైద్య రంగంలో భూంరెడ్డి పేరు తెలియని వాళ్లుండరు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించడమే కాకుండా జిల్లాలోనే ప్రైవేట్ రంగంలో తొలి ఆపరేషన్ నిర్వహించిన గొప్ప డాక్టర్ భూంరెడ్డి స్వతహాగా సర్జన్ అయిన భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలందిస్తూ పేదల పాలిట దేవు డిగా మారిన మహానుభావుడు భూంరెడ్డి. చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భూంరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో యూరాలజీ, న్యూరో సర్జరీ కేసులకు పెట్టింది పేరు. భూంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలన్నారు

## సర్కారు బడుల్లో చదివిస్తేనే

# పిల్లలకు బంగారు భవిత



- నూతనంగా చేరిన పదిమంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ
- శాంతినగర్ లో అధికారులు స్థానికులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించిన
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్

.కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్): సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యను అభ్య సించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుం దన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వంత ప్రచార వాహనంతో ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ కొత్తగా చేరిన పది మంది విద్యార్థులకు ప్రోత్సాహ కంగా స్కూల్ బ్యాగులు స్వయంగా పంపిణీ చేశారు. శాంతినగర్ లో జిల్లా విద్యాధికారి మొండ య్యతో కలిసి అధికారులు స్థానికులు తల్లిదండ్రుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో సుడా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్య తను తల్లిదండ్రులు గుర్తించాలని ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మేధావులు అన్ని రంగాలకు చెందిన వారు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామ ని రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. చింతకుంట శాంతినగర్ గాంధీనగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన నరేందర్ రెడ్డి బాత్రూంలు వంటశాలల లాంటి సమస్యలు సుడా నిధులతో పరిష్కరిస్తామని క్లాస్ రూంలు, ప్రహరీ గోడకు సంభందించి కలెక్టర్ తో చర్చించి పరిష్కరిస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాలలో కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు స్థానిక నాయకులు మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, లక్ష్మీనారాయణ, అనిల్ కుమార్, సుజాత, నిర్మల, రంగానాయక్, సత్యం గౌడ్, అజీమ్ నూర్, జమీర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలి



**డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి**

.జమ్మికుంట జూన్ 9 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విలీనం చేసే ప్రక్రియను మానుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణుమాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు ప్రభుత్వ ఉత్తర్వుల మీద అవగాహనా సదస్సు ఏర్పాటు చేయనైనది. ఈ సదస్సులో పాఠశాల నిర్వహణపై రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి మాట్లాడారు. సెలవు నిబంధనలు ప్రభుత్వ ఉత్తర్వుల మీద రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి సంపూర్ణ అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను మూసివేత దిశగా ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం అందులో భాగంగానే పాఠశాలలను కుదించాలనే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్.సి, ఎస్.టి , బలహీన వర్గాలకు చెందిన పిల్లలని వారికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుతరగదులతో పాటు ఐదుగురు టీచర్లను నిరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఇల్లందకుంట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు రాగిణి, లహరి అనూష , ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
- రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



.కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్): సోమవారం రోజున కరీంనగర్ నగర పాలక సంస్థలో ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం అమెండ్మెంట్ అక్ట్ నెం.4, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 14, 25 జనవరి నగరపాలక సంస్థలో 66 డివిజన్లుగా ఏర్పాటు చేయడం జరిగింది స్వాగతం పలుకుతున్నాం . ఇట్టి 66 డివిజన్లలో ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతూ,5 డివిజన్లు కేటాయించాలని వినతి పత్రంలో జిల్లా కలెక్టరుని కోరుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థలో ఐదు ఎస్టీ డివిజన్లుగా ఏర్పాటు చేయాలని, నగరపాలక సంస్థలో 66 డివిజన్లు ఏర్పాటు చేసినందుకు. ఐదు డివిజన్లను ఎస్టీలకు కేటాయించాలని. ఇంతకు ముందు కరీంనగర్ నగరపాలక సంస్థలో ఎస్టీలకు ఒక్క డివిజన్ మాత్రమే. ఎస్టీ అభ్యర్థికి కేటాయించారు. రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నందున ఎస్టీ రిజర్వేషన్లు సవరణ చేసి గిరిజనులకు స్థానిక ఎన్నికల్లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, గిరిజనులకు తక్కువ సంఖ్యలో చూయించినందువల్ల గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టరైన తమరు వెంటనే నగరపాలక సంస్థ 66 డివిజన్లలో 5 డివిజన్లకు ఎస్టీ రిజర్వేషన్లు కేటాయించి గిరిజనులకు సరైన న్యాయం చేయాలని పైన తెలిపిన 10 శాతం రిజర్వేషన్లు నగరపాలక సంస్థలో అమలు చేయాలని వినతి పత్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్, క్రాంతి యువజన సంఘం, ఎస్సీ, ఎస్టీ కులాల ఐక్య వేదిక, గిరిజన సంక్షేమ సంఘం, ఇతర సంఘాల ద్వారా విజ్ఞప్తి చేశారు.

### హుజురాబాద్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయండి

**-కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతి**



.జమ్మికుంట జూన్ 9 (నినాదం న్యూస్): హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్ లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేక పోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్ లు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాం తాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కేంద్ర మం త్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హుజురాబాద్ నియోజక వర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ తూర్పాటి రాజు సంపెల్లి సంపత్ రావు కొలగాని రాజు బైరెడ్డి రమణారెడ్డి ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వాసులకు

# జాతీయ బంగారు నంది అవార్డుల ప్రదానం



.కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్): తెలంగాణ ఫార్మేషన్ డే పర్యావరణ దినోత్సవం, నేషనల్ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి. సి. ఎస్. వల్లూరి ఫౌండేషన్ ప్రగతి ఫౌండేషన్ సంయు క్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులైన నిష్ణాతులందరినీ గుర్తించి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ బంగారు నంది అవార్డుల తో సత్కరించింది. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న స్థానిక వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ , ప్రభుత్వ విభాగంలో ఇంజనీరుగా సేవలందిస్తున్న ఈద కుమారస్వామి, ప్రైవేటు విభాగంలో ఇంజనీరుగా విశేష సేవలందిస్తున్న కోల అన్నారెడ్డి, మాజీ మంత్రి సినీ ప్రముఖులు బాబు మోహన్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి , ఆచార్య ద్రైవిజ్ఞ శర్మ , మల్కాజ్ గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సినీ ప్రముఖులు దొరై స్వామి,లకు దర్బార్ చంద్రశేఖర్ చేతుల మీదుగా బంగారు నంది అవార్డులతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు వివిధ రంగాలలో సేవలందించిన అతిరథ మహార థులు అట్లే కార్యక్రమ నిర్వాహకులు ఫౌండేషన్, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ అలాగే ప్రగతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయన్స్ ప్రతినిధులు పులాల శ్యామ్, గాలిపెల్లి నాగేశ్వర్, చరిమెల వెంకటేశ్వర్లు, హైమవతి మహేష్, అల్లాడి ఆనంద్ కుమార్, సుద్దపల్లి ప్రసాద్, డాక్టర్ ఎం. వసంతరావు, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ అరుణ్ కటారి, డాక్టర్ రమణాచారి, డాక్టర్ నగేష్, డాక్టర్ బి. సునీల్ రాజ్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతం,రాష్ట్ర తానా అసోసియేషన్ ప్రతినిధులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# అదనపు వరకట్నం కోసం వేధింపులు

.జమ్మికుంట, జూన్ 9 (నినాదం న్యూస్) : జమ్మికుంట పోలీస్ స్టేషన్లో అదనపు వరకట్నపు కేసు నమోదు అయినట్లు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని నాగం పేట గ్రామానికి చెందిననంగి వనిత కు 10 సంవత్సరాల క్రితం నంగి శరత్ కుమార్ తో వివాహ సమయంలో ఇవ్వాల్సిన కట్నకానుకలు ఇచ్చి మ్యారేజ్ చేశారు. నంగి వనిత శరత్ కుమార్ కు ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో, అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని , తన అత్త అయిన నంగి తిరుపతమ్మ , ఆడపడుచు బైరి సరిత, ఆడపడుచు భర్త అయినా అయినా బైరి రవీందర్, రెండో వాడపడుచు అయినా జంగిలి సమంత , ఆడపడుచు భర్త అయినా జంగిలి రాజేశ్వరరావు అను వారందరూ కలిసి తనని అదనపు కట్నం కోసం వేధిస్తూ, ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని హింసిస్తున్నారని నంగి వనిత ఫిర్యాదు చేయగా అట్టి వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ఎస్.సు రామకృష్ణ తెలిపారు.

# ఖర్జూరం, పాలు కలిపి తీసుకుంటున్నారా..?



శరీరంలో ఎముకలు బలంగా, దృఢంగా ఉండాలంటే కాల్షియం తప్పనిసరిగా అవసరం. అంతేకాదు.. దంతాలు ఆరోగ్యంగా ఉండేందుకు కూడా కాల్షియం తప్పనిసరి. వయసుకు తగినట్లుగా కండరాలు కదలడానికి, ఎముకల సాంద్రతను, వాటిలో బలాన్ని కాపాడడంలోనూ కాల్షియం కీలక పాత్ర పోషిస్తుంది.


అంతేకాకుండా మీ మెదడు నుంచి శరీరంలోని ప్రతి భాగానికి సందేశాలను తీసుకువెళ్లడానికి నరాలకు కాల్షియం అవసరం. రక్త నాళాలు మీ శరీరం అంతటా రక్తాన్ని తరలించడంలో కాల్షియం సహాయపడుతుంది, మీ శరీరంలోని అనేక విధులను ప్రభావితం చేసే హార్మోన్లను విడుదల చేయడంలో కాల్షియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలేంటో తెలుసుకోవటం తప్పనిసరి అంటున్నార్నారు ఆరోగ్య నిపుణులు. పాలు, ఖర్జూరలో కాల్షియం, ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే శరీరానికి పోషకాలు అందుతాయని చెబుతున్నారు. అదేలాగో పూర్తి వివరాల్లోకి వెళితే. మీరు తరచుగా జీర్ణ సమస్యతో బాధపడుతుంటే, రాత్రి పడుకునే ముందు ఖర్జూరం పాలు తాగండి.



దీంతో జీర్ణక్రియ మెరుగుపడు తుంది. డతాయి. ఖర్జూరం పాలు తాగడం వల్ల నిద్రలేమికి చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. ఖర్జూరంలో ఐరన్, విటమిన్ సి, డి, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. బరువు పెరగాలనుకునే వారు ఖర్జూరాలను పాలలో నానబెట్టి, రాత్రి పడుకునే ముందు తాగడం మంచిది. ఖర్జూరంలో కేలరీలు, పోషకాలు అధికంగా ఉంటా యి. ఇవి బరువు పెరగడానికి తోడ్పడ తాయి. పాలలో ఖర్జూరం కలపడం వల్ల కండరాలకు మంచి పోషకాలు అందుతాయి. ఖర్జూరంలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ డ్రింక్ కండరాల నిర్మాణానికి, దృఢంగా ఉండటానికి సహాయపడుతాయి. బిపిని నియంత్రించడానికి పాలలో ఖర్జూరం కలిపి తాగండి. ఎందుకంటే వాటిలో మంచి పొటాషియం ఉంటుంది.

## విటమిన్ ఎఫ్ గురించి విన్నారా..?

### చర్మ సౌందర్యానికి శ్రీరామరక్ష..



విటమిన్ ఎఫ్ అనేది సాంప్రదాయ విటమిన్ కాదు. కానీ రెండు ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలను సూచించే పదం. ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం (ALA), ఒమేగా-3 కొవ్వు ఆమ్లం, లినోలెయిక్ ఆమ్లం (LA), ఒమేగా-6 కొవ్వు ఆమ్లం కలిపితే విటమిన్ ఎఫ్ అంటారు.ఇది చర్మ సౌందర్యాన్ని కాపాడుతుంది. ఈ కొవ్వు ఆమ్లాలు ఆరోగ్యకరమైన కణ త్వచాలను నిర్వహించడం, శోథ ప్రక్రియలను నియంత్రించడం, మొత్తం హృదయ, నాడీ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వంటి వివిధ శారీరక విధులకు కీలకమైనవి.

చర్మ అవరోధాన్ని బలపరుస్తుంది: విటమిన్ ఎఫ్ చర్మ అవరోధానికి అవస రమైన భాగాలు అయిన సిరామైడ్‌లు, లిపిడ్‌ల ఏర్పాటుకు దోహదం చేస్తుంది. బలమైన చర్మ అవరోధం తేమను నిలుపుకోవడంలో సహాయపడు తుంది. పర్యావరణ దురాక్రమణల నుంచి రక్షిస్తుంది. చర్మ అవరోధాన్ని బలోపేతం చేయడం ద్వారా, విటమిన్ F ట్రాన్స్‌ఎపిడెర్మల్ నీటి నష్టాన్ని (TEWL) నిరోధించడంలో సహాయపడుతుంది, చర్మం హైడ్రేటెడ్‌గా. మృదువుగా ఉండేలా చేస్తుంది.

వాపును తగ్గిస్తుంది: ALA, LA రెండూ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి చికాకు కలిగించే చర్మాన్ని ఉపశమనం చేస్తాయి. మొటిమలు, తామర, సోరియాసిస్ వంటి పరిస్థితులను నిర్వహించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. విటమిన్ ఎఫ్ ఇవి పుష్కలంగా ఉంటాయి.

స్కిన్ హీలింగ్‌ను ప్రోత్సహిస్తుంది: విటమిన్ ఎఫ్ కణాల పునరుత్పత్తి, మరమ్మత్తుకు మద్దతు ఇస్తుంది. గాయాలను నయం చేయడంలో, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ సంరక్షణలో విటమిన్ ఎఫ్‌ను క్రమం తప్పకుండా చేర్చడం వల్ల ఆకృతిని మెరుగుపరచడం, కరుకుదనాన్ని తగ్గించడం ద్వారా మృదువైన, మరింత ప్రకాశవంతమైన చర్మాన్ని పొందవచ్చు.

విటమిన్ F మూలాలు: విటమిన్ F అవిసె గింజల నూనె, కనోలా, గుమ్మడికాయ, వాల్నట్ నూనె వంటి ఇతర విత్తన గింజల నూనెలతో పాటు కొవ్వు చేపలు అయిన సాల్మన్, ట్రౌట్, మాకేరెల్, సార్డినెస్, ట్యూనా అలాగే కొన్ని మాంసాలు నుంచి ఎక్కువగా లభిస్తుంది.



## సమ్మర్‌లో తరచూ తలనొప్పి.. !

# కారణాలేంటో తెలుసా..?

వేసవిలో చాలామందికి తరచూ తలనొప్పి వస్తుంటుంది. అయితే, దానిని ట్రిగర్ చేసే అంశాలు ఏంటో తెలిస్తే, నివారణ ఈజీ అవుతుంది. అందుకే సమ్మర్ ఎక్కువగా వచ్చే తలనొప్పికి కారణాలేంటో జాగ్రత్తగా గ్రహించినట్టయితే..సమ్మర్‌లో ఎక్కువగా డీహైడ్రేషన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దానిని తగ్గించుకోవడానికి హైడ్రేటెడ్‌గా ఉండాలి. ఎక్కువ చెమట రావడం, ఫ్లూయిడ్స్ బయటకు వెళ్లడం వల్ల కూడా తలనొప్పి వస్తాయి. నేరుగా సన్‌లైట్ పడడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. హీట్ రిలేటెడ్‌గా తలనొప్పి వస్తాయి.
రక్తంలో షుగర్ లెవెల్స్ డ్రాప్ అయినప్పుడు కూడా తలనొప్పి వస్తాయి. సమ్మర్?లో వేడి వల్ల నిద్ర సమస్యలు వస్తాయి. వీటివల్ల కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. సైనస్ సమస్య ఉన్నవారికి దుమ్ము, కాలుష్యం.. సమ్మర్?లో గాలి వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వేడి ఎక్కువగా ఉండడం వల్ల



కొందరు కెఫిన్ తీసుకోవడం తగ్గిస్తారు. దీనివల్ల కూడా తలనొప్పి వస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ ఇంబ్యాలెన్స్ అవ్వడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉంటే కూడా తలనొప్పి వస్తుంది.

# అద్భుత ఔషధం అలోవెరా..

### ప్రయోజనాలు తప్పక తెలుసుకోండి..

అలోవెరాలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్లు, ఖనిజాలు వంటివి సమృద్ధిగా నిండివున్నాయి. ఇవన్నీ అధిక బరువును తగ్గించేందుకు ఉపయోగపడతాయి. ఇందుకోసం ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును తీసుకోవటం వల్ల కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు.

**జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. మంచి ఫలితం ఉంటుంది. ముఖం, శరీరంపై ట్యాన్ సమస్యకు కూడా అలోవెరాతో చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు.**
ఇందుకోసం అలోవెరా గుజ్జు నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకుని చిక్కటి ఫేస్‌ప్యాక్‌లా తయారు చేసుకోవాలి. దీనిని ముఖానికి అప్లై చేసి సుమారు 15నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తరువాత వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే.. త్వరలోనే ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవెరాలో గాయాలను మాన్పించే గుణాలు, చర్మాన్ని కోమలంగా మార్చే లక్షణాలూ ఉన్నాయి.

కేశ సౌందర్యంలోనూ అలోవెరా అద్భుతంగా పనిచేస్తుంది. జుట్టు సమస్యలకు నివారణగా



కలబంద గుజ్జునూ... కొబ్బరి నూనెనూ కలిపి... దాన్ని తలకు పట్టిస్తే చాలు. జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి.

# ఆహా చద్దన్నం..

## ప్రయోజనాలు అనేకం..

ఇప్పుడు కాదు కానీ.. ఒక 25 సంవత్సరాల క్రితం ఉదయాన్నే టిఫిన్‌గా మన పూర్వికులు ఏం తీసుకునేవారో తెల్సా.. చద్దన్నం. అవును ముఖ్యంగా పల్లెటూర్లలో ఉదయాన్నే చద్దన్నంలో పెరుగు వేసుకుని..ఉల్లిపాయ, పచ్చి మిరపకాయ లేదా ఏదైనా పచ్చడి నంజు పెట్టుకుని తినేవారు. ఆ సమయంలో పొద్దున్నే పనులకు వెళ్లేముందు టైం లేక.. రాత్రి అన్నం వేస్ట్ చేసే ఉద్దేశం లేక అలా చేసేవారు కానీ.. అది అమృతంతో సమానం అని ఆ తర్వాత కాలంలో తెలిసింది. కాగా పల్లెటూర్లలో కొందరు ఇప్పటికీ చద్దన్నమే తింటున్నారు. దాని ఉపయోగాలు తెలిసిన తర్వాతే ఇప్పటి జనరేషన్ వాళ్లు సైతం చద్దన్నం వైపు మళ్లుతున్నారు. చద్దన్నం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..


1. నేచురల్ ప్రోబయాటిక్: చద్దన్నం పులిసినప్పుడు అందులో లాక్టోబాసిల్లస్ అనే హెల్తీ బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. పులిసిన అన్నం తీసుకోవడం ద్వారా ఫుడ్ ఈజీగా జీర్ణమవుతుంది.

2. శరీరానికి చల్లదనం: చద్దన్నం మన శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఎండాకాలంలో చద్దన్నం తింటే.. బాడీ ఎక్కువ డీహైడ్రేట్ అవ్వదు.

3. ఎన్నో పోషక విలువలు: చద్దన్నం పులియడం వల్ల అన్నంలో ఉన్న పోషకాలు శరీరానికి ఈజీగా అందుతాయి. మన ఆరోగ్యానికి ఎంతో అవసరం అయిన విటమిన్ బి12 లాంటి ముఖ్యమైన పోషకాలు దీని ద్వారా అధికంగా లభిస్తాయి. ఇవి ఎనర్జీ ప్రొడక్షన్ కోసం.. నాడీ వ్యవస్థ యాక్టివ్‌గా పని చేసేందుకు ఉపయోగపడతాయి.

4. కొలెస్ట్రాల్ నియంత్రణ: చద్దన్నం తీసుకోవడం ద్వారా రక్తంలోని బ్యాడ్ కొలెస్ట్రాల్ నిల్వలు తగ్గిపోతాయి. సో.. మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

5. రోగనిరోధక శక్తి పెంపు: చద్దన్నంలోని తేలికపాటి యాసిడిటీ, సహజ ఫెర్మెంటేషన్ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.



7. డయాబెటిస్ ఉన్న వారికి ఉపయోగం: చద్దన్నంలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్ ఉన్నవారు కూడా భయపడకుండా తినవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచుతుంది.
చద్దన్నం తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్యకరమైన ఆహారం. మన పూర్వీకుల నుంచి వచ్చిన సహజమైన ఇమ్యూనిటీ బూస్టర్. దీన్ని ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో

# మీ చేతికి రూ. 35 లక్షలు

నినాదం మార్కెట్

పోస్ట్ ఆఫీస్ అనేక పథకాలు చాలా ప్రజాదరణ పొందాయి. ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడంలో ఎటువంటి ప్రమాదం లేదు. లక్షలాది మంది పోస్ట్ ఆఫీస్ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. పోస్టల్ శాఖకు చెందిన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద అనేక పథకాలు ఉన్నాయి. వీటిలో ఒకటి గ్రామ సురక్ష యోజన. ఈ పథకం కోసం, మీరు రోజుకు రూ. 50 ఖర్చు చేయాలి. ఆ తర్వాత మీరు రూ. 35 లక్షల వరకు భారీ నిధిని సృష్టించవచ్చు.

ఇండియన్ పోస్ట్ ఆఫీస్ (పోస్ట్ ఆఫీస్ స్కీమ్స్)లో అనేక రకాల పొదుపు పథకాలు అమలులో ఉన్నాయి. కోట్లాది మంది పోస్ట్ ఆఫీస్ స్కీమ్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందుతున్నారు. అందుకే చాలా మంది పోస్ట్ ఆఫీస్ స్కీమ్‌లలో డబ్బు పెట్టుబడి పెడతారు. పోస్ట్ ఆఫీస్ స్కీమ్‌లలో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎటువంటి ప్రమాదం లేదు. ఇక్కడ రాబడి హామీ అందిస్తుంది.

**గ్రామ సురక్ష యోజన ప్రయోజనం ఏమిటి?**

గ్రామ సురక్ష యోజనలో పెట్టుబడి పెట్టేవారు రూ. 35 లక్షల పూర్తి ప్రయోజనాన్ని పొందవచ్చు. పెట్టుబడిదారుడు 80 సంవత్సరాల వయస్సులో ఈ పథకం ఈ మొత్తాన్ని బోనస్‌తో పాటు పొందుతారు. పెట్టుబడిదారుడు 80 సంవత్సరాల వయస్సులోపు మరణిస్తే, అతని నామినీ ఈ మొత్తాన్ని పొందుతారు. 19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు గల ఏ భారతీయ పౌరుడైనా ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. దీనిలో రూ. 10,000 నుండి రూ. 10 లక్షల వరకు పెట్టుబడులు పెట్టవచ్చు. మీరు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షిక ప్రాతిపదికన దాని వాయిదాలను చెల్లించవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను




కొనుగోలు చేస్తే, 55 సంవత్సరాల వయస్సు వరకు మీరు రూ. 1,515 ప్రీమియం చెల్లించాలి.

**గ్రామ సురక్ష యోజనలో బోనస్ బోనస్!**
ఈ పథకంలో పెట్టుబడి పెట్టేవారికి నాలుగు సంవత్సరాల తర్వాత రుణ సౌకర్యం లభిస్తుంది. పాలసీదారుడు దానిని సరెండర్ చేయాలనుకుంటే పాలసీ ప్రారంభించిన తేదీ నుండి మూడు సంవత్సరాల తర్వాత దానిని సరెండర్ చేయవచ్చు. ఈ పథకంలో పెట్టుబడిపై ఐదు సంవత్సరాల తర్వాత బోనస్ కూడా లభిస్తుంది.

**ఎంత మొత్తం వస్తుంది?**
ఈ పథకంలో అర్హత ఉన్న ఎవరైనా వ్యక్తి ప్రతి నెలా రూ. 1,500 డిపాజిట్ చేస్తే, అతను రోజుకు రూ. 50 మాత్రమే ఖర్చు చేయాలి. పథకం మెచ్యూర్ తర్వాత అతను రూ. 35 లక్షల వరకు రాబడిని పొందవచ్చు.

ఒక పెట్టుబడిదారుడు 55 సంవత్సరాలలో మెచ్యూర్‌కు రూ. 31,60,000, 58 సంవత్సరాలలో మెచ్యూర్‌కు రూ. 33,40,000, 60 సంవత్సరాలలో రూ. 34.60 లక్షలు పొందుతారు. గ్రామ సురక్ష యోజన కింద 80 సంవత్సరాలు నిండిన తర్వాత డబ్బును అందజేస్తారు. వ్యక్తి మరణిస్తే ఈ డబ్బు నామినీకి అందిస్తారు.

## ఆర్బీఐ గుడ్‌న్యూస్.. లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు




అంచనాలకు మించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను అరశాతం మేర తగ్గించడం దేశీయ సూచీలకు బూస్ట్ ఇచ్చింది. అలాగే అంతర్జాతీయ పరిణామాలు, నగదు నిల్వల నిష్పత్తిలో ఆర్బీఐ కోత విధించడం కూడా మార్కెట్లకు కలిసివస్తోంది. ఈ పరిణామాల కారణంగా మార్కెట్ పాజిటివ్‌గా రియాక్ట్ అయింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి.

గత శుక్రవారం ముగింపు (82, 188)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 380 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు లాభపడి 82, 669 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 256 పాయింట్ల లాభంతో 82, 445 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది.

చివరకు 100 పాయింట్ల లాభంతో 25, 103 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, బంధన్ బ్యాంక్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, మనప్పురం ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కల్యాణ్ జువెల్లర్స్, ఏపీఎల్ అపోలో, ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 664 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 261 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.62గా ఉంది.

# ప్రపంచ ఫ్యాషన్ ఎగుమతి కేంద్రంగా భారత్



ఫ్యాషన్ రంగంలో భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చే లక్ష్యంతో దేశీయ అతిపెద్ద రిలయన్స్ రిటైల్, గ్లోబల్ బ్రాండ్ షీన్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. వచ్చే 6-12 నెలల్లో దేశంలో షీన్-బ్రాండెడ్ దుస్తులను స్థానిక అమ్మకాల కోసం మాత్రమే కాకుండా, అమెరికా, యూకే సహా అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసే ప్రణాళికను ఇరు కంపెనీలు సిద్ధం చేసినట్టు వెల్లడించాయి. సింగపూర్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఫ్యాషన్ బ్రాండ్ షీన్, మనదేశంలో కార్యకలాపాలను విస్తరించేందుకు ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 2026 మధ్య నాటికి భారతీయ గార్మెంట్ తయారీదారుల నెట్‌వర్క్‌ను 150 నుంచి 1,000కి పెంచడానికి కంపెనీలు పోటీ పడతాయని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఫ్యాషన్ రిటైలర్లు చైనాపై ఆధారపడకుండా భారత మార్కెట్లో తయారీ, సరఫరా, అమ్మకాలు, కార్యకలాపాల బాధ్యతను చేపట్టాలని షీన్, రిలయన్స్ భావిస్తున్నాయి. షీన్ బ్రాండ్ తొలిసారి 2018లో భారత మార్కెట్లోకి అడుగు పెట్టింది. కానీ సరిహద్దు ఉద్రిక్తతల మధ్య చైనా-సంబంధిత యాప్‌లపై నిషేధం కారణంగా 2020లో షీన్ యాప్ నిషేధానికి గురైంది. తిరిగి 2025లో రిలయన్స్‌తో భాగస్వామ్యం ద్వారా షీన్ఇండియా.ఇన్‌ను నిర్వహించేందుకు లైసెన్సింగ్ ఒప్పందం జరిగింది. తద్వారా షీన్ బ్రాండ్ మళ్లీ మన మార్కెట్లోకి అడుగుపెట్టింది.

## జేఎస్‌డబ్ల్యూ నుంచి భారీ వర్క్ ఆర్డర్ పొందిన ఎల్ అండ్ టీ

లార్సెన్ & టూబ్రో(ఎల్&టీ)కు సంబంధించిన హెవీ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(HCI) ఈ రోజు(సోమవారం) మహారాష్ట్రలో భవాలీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ (PSP)కు సంబంధించిన పనుల కోసం JSW ఎనర్జీ నుంచి భారీ వర్క్ ఆర్డర్‌ను పొందింది. 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్ట్‌లో రిజర్వాయర్లు, సొరంగాలు, భూగర్భ పవర్‌హౌస్‌తో సహా విస్తృతమైన సివిల్ వర్క్స్ ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్రలోని నాసిక్, థానే జిల్లాల్లో ఉంది. వివిధ చిన్న యూనిట్లను కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్ మొత్తం 1500 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉండేలా రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ పనిలో అప్రోచ్ రోడ్లు, జలాశయాలు, వాటర్ కండక్టర్ సిస్టం, ప్రెషర్ టన్నెల్స్, భూగర్భ పవర్‌హౌస్ యూనిట్ నిర్మాణంతో సహా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని సివిల్ వర్క్స్ ఉంటాయి

LARSEN & TOUBRO

## బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలకు ఎంపిక



.మంథని టౌన్ జూన్ 09 (నినాదం న్యూస్ ) : మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 4 వ తేదీన ప్రారంభమైన యువతకు ఉద్యోగ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన అభ్యర్థులకు సోమవారం హెచ్ డి బి, డెబిట్ కేర్ సర్వీస్ బ్యాంకింగ్ కంపెనీ వారు ఆన్లైన్లో ఇంటర్వ్యూలు నిర్వహించి మొత్తం 40 మందిలో 25 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి ఎల్ వి ఎస్ ఎస్ సుబ్బారావు ఆన్లైన్లో అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని కష్టపడి పని చేసినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు నని తెలియజేశారు.అలాగే ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శిక్షణ ధ్రువ పత్రాలను,అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు తోడ్పడిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు,యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సుబ్బారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ కూడా ఈ కళాశాలలో ప్రవేశాలు పొంది భవిష్యత్ రోజులలో ఉద్యోగాలు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎఫ్ ఎస్ ఐ ప్రతినిధి గట్టు శ్రీనాథ్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిషయ్య, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ ,చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస ,రజిత, బోధనేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్, అశోక్, రాజు, దుర్గరాజు, సురేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**



.ఆసిఫాబాద్ ,జూన్ 9 (నినాదం న్యూస్):ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం బజారు వాడికి చెందిన సంగీత తనకు ఆశ కార్యకర్తగా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ కు చెందిన లక్కారపు కళావతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం కౌటగూడ గ్రామానికి చెందిన ఎడం లక్ష్మణ్ గత సంవత్సరం అగ్ని ప్రమాదంలో తన ఇల్లు ధ్వంసం అయినందున ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన పూజారి బాయక్క తాను సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం బారెగూడ గ్రామానికి చెందిన భీమ్ రావు తన తాత పేరిట గల భూమిని ఇతరులు అక్రమంగా పట్టా మార్చుకుంటున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జోస్నభీ తాను ఒంటరి మహిళ అని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్ధీ సమర్పించారు. తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన పోలె లింగయ్య తన పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన సోనులే సంతోష్ బాబు తమ గ్రామంలో డి. టి. సి. పి. అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ఇండ్ల స్థలాలుగా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన బండారి సత్యనారాయణ తమ తండ్రి పేరు మున్సిపల్ రికార్డులలో తప్పుగా నమోదయిందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న నీలం మధు ముదిరాజ్

హుస్నాబాద్ జూన్ 9 (నినాదం న్యూస్): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో 15 ను రోజుల క్రితం పోలు హరీష్ ముదిరాజ్ అనారోగ్య సమస్యలతో మృతి చెందగా ఈ విషయాన్ని హుస్నాబాద్ ఎన్ ఎం ఆర్ సోషల్ మీడియా టీమ్ తెలుసుకొని మెదక్ కాంట్రిస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కి తెలపగా నిరుపేద కుటుంబానికి చెందిన పోలు హరీష్ కుటుంబానికి నీలం మధు ముదిరాజ్ స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఆ ఆర్థిక సహాయాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్ ఎం ఆర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ హుస్నాబాద్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దొంతర వేణి శ్రీనివాస్ ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న నీలం మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు.పోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సున్నపు రమేష్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కేశవేణి రమేష్ ముది రాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

- మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య
- పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత



.సుల్తానాబాద్,జూన్ 09(నినాదం న్యూస్) :ప్రైవేటుకుదీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్యాబోధన పిల్లలకు అందిస్తున్నామని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య స్పష్టం చేశారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భా గంగా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పదవతరగతిలో వంద ఉత్తీర్ణత సాధించా రని , ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన ,ప్రతి విద్యా ర్థి పై ప్రత్యేక శ్రద్ధ ఉదయం రాగి జావా అందించి మధ్యాహ్నం సన్నబియ్యంతో కూడిన రుచికరమై న భోజనం అందిస్తున్నామని.ప్రతినెల మూడో శ నివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసివిద్యార్థుల ప్రగతి పై సమీక్షఉంటుం ద న్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరు గుతుందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాల నివివరించారు.పాఠశాల ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫార్మ్ ఉచిత పాఠ్య పుస్త కాలు నోట్ బుక్స్ లు అందజేస్తామని తెలిపా రు.పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థుల, హాజరు శాతం కలిగివున్న విద్యా ర్థుల ను సన్మానించారు.10 లో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు.పాఠశాల శ్రేయోభిలాషులు మారు పాక నర్సయ్య చేతుల మీదుగా బడిబాట కరప త్రాలను ఆవిష్కరించి. బడిబాట ప్రతిజ్ఞ నిర్వ హించారు. పి హెచ్ ఎస్ కనుకల పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సెక్రటరీ రాధా, మాజీ సర్పంచ్ పోలు అంజయ్య మాజీ ఎంపిటీసీ మీస సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు , అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు , స్వశక్తి సంఘాల మహి ళలు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు , త ల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్కూళ్లలో ప్రవేశాలు పెంచేందుకే బడి బాట




.మంథని జూన్ 9 (నినాదం న్యూస్): ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకే ప్రభుత్వం బడి బాట కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాక ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో సోమవారం గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవహగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ పిల్లల తల్లి తండ్రుల్లో చైతన్యం తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికే ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, తదితర వాటిని ఉచితంగా అందిస్తుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యాపరంగా కృషి చేస్తున్న ఆయన ఆశయాలకనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు రాగా దాన్ని కొత్త శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పంచాయతి కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సిఏలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-వ్యాపార మండల అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్**
**-దివ్యాంగులకు అన్నదానం**



.సుల్తానాబాద్, జూన్ 09(నినాదం న్యూస్): అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, దివ్యాంగులకు అన్నదానం చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తు న్నానని వ్యాపార మండల అధ్యక్షుడు పల్ల శ్రీని వాస్ అన్నారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో సోమవారం కీర్తి శేషులు పల్ల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమా రుడు పల్లా శ్రీనివాస్ (నందిని కన్ఫెక్షనరీ ), యజ మాని దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సం దర్భంగా పల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్న పర బ్రహ్మ స్వరూపమని,అన్ని దానాల కన్నా అన్న దా న గొప్పదని అన్నారు.ప్రతి ఒక్కరూ జ్ఞాపకార్థం మానసిక వికలాంగులకు అన్నదానం చేయాల న్నారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం శ్రీనివాస్, సీని యర్ జర్నలిస్టులు కొమురవెల్లి భాస్కర్, మంద శ్రీనివాస్ గౌడ్, సామాజిక సేవకులు ఎలగందుల మల్లేశం,మియాపురం శ్రీనివాస్ పలువురు పాల్గొ న్నారు.

## వైభవంగా సివి రామన్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం





- పది సంవత్సరాల విద్యార్థుల సందడి
- 25 సంవత్సరాల తరువాత కలిసిన విద్యార్థులు అధ్యాపకులు
- మొదటి బడి అమ్మ వోడి.. కళాశాలలే విద్యార్థులకు గుడి బీ సి వి రామన్ కళాశాల వ్యవస్థాపకులు గురజాల రవీందర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని శుభం ఫంక్షన్ హాల్ లో ఆదివారం సి వి రామన్ కళాశాల పది సంవత్సరాల (1997 నుండి 2006 ) పూర్వ విద్యార్థుల సందడి సంబరాలు అంబరాన్ని అంటాయి . సుమారు 400 మంది పూర్వ విద్యార్థులు 25 ఏండ్ల తరువాత ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. . విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆట పాటలతో అలరించారు .విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ముఖ్య అతిధులుగా హాజరైన గురజాల రవీందర్ , శేఖర్ లు మాట్లాడుతూ.. కాలేజీ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మెళన కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఆర్గనైజర్ సల్ల నరేష్ ని అభినందించారు . అని రంగాల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తెలిపారు . విద్యార్థి ఏ దశలో ఉన్న గురువుల వద్దనే చదువు సంస్కారం నేర్చుకుంటాడని అన్నారు . సి వి రామన్ విద్యార్థులు అధ్యాపకులు ఒకే వేదికపై కలువడం గత జ్ఞాపకాలు నెరవేసుకోవడమే మరిచి పోలేని అనుభూతినిచ్చిందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసిన దక్కన్ స్టోర్ ఎం డి వెంకటరమణ సివి రామన్ ప్రిన్సిపాల్ నర్సయ్య లను విద్యార్థులు కృత జ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు నర్సయ్య,కమల్,భూపతి,వంగల వెంకటర మణ,వీరేశం,ఆర్గనైజర్ లు సల్ల నరేష్ ,అనిల్ రావు,దామెర శేఖర్,అనురాధ, అనిత,కస్తూరి శ్రీధర్ , ప్రకాష్ గోగు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన బొల్లి స్వామి



ధర్మారం జూన్ 9 (నినాదం న్యూస్): ఈరోజు క్యాబినెట్ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా ఆయన నివాసం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మరియు, మాజీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఎంపిటిసి ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు బొల్లి స్వామి, నాయకులు ఇంజపురి కుమార్, చిప్ప మణి వర్మ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి




- మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండెల మారుతి

.మంథని టౌన్ జూన్ 09 (నినాదం న్యూస్ ) మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973-75 విద్యా సంవత్సరంలో ఇంటర్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈనెల 15న నిర్వహించే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండెల మారుతి కోరారు.ఈ సందర్భంగా సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 15 న మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుటకు విద్యార్థులందరికీ ఆహ్వానాలు పంపించడం జరిగిందన్నారు. ఆహ్వానం అందరిని వారు కూడా సహృదయంతో అర్థం చేసుకొని ఫోన్ ద్వారా సంప్రదించి కూడా రావచ్చునని కోరారు.ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరై ఆనందాన్ని పంచుకోవాలని కోరారు.అందరూ వస్తేనే కార్యక్రమం. దిగ్విజయంగా జరుగుతుంది కాబట్టి అందరు హాజరై సహకరించాలని కోరుతున్నామని అన్నారు.చందుపట్ల సుధాకర్ రెడ్డి,పారిశ్రామికవేత్త కొమురవెల్లి విజయకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత.... దిక్సూచి అతడు

- అభివృద్ధి పథంలో సుల్తానాబాద్ మండలం
- ఏడాదిన్నరలో 50 కోట్లతో గణనీయమైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్



.సుల్తానాబాద్,జూన్ 0 9 (నినాదం న్యూస్): ఏడాదిన్నరలో సుల్తానాబాద్ పట్టణం, మండలాన్ని దశల వారీగా అభివృద్ధి పరుస్తూ, అభివృద్ధిలో ముందు వరుసగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిలుపుతున్నాడని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్న య్య గౌడ్ కొనియాడారు .సోమవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని అన్నయ్య గౌడ్ నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాం గ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార ధ్యంలో ఏర్పడి 17 నెలల తరుణంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం తో పాటు మున్సిపాలిటీ అనేక రంగాలలో అభివృద్ధి పరుస్తున్నారని గతంలో పది సంవత్సరాలు పా లించిన బి.ఆర్. ఎస్ ప్రభుత్వం మండలం పై సవ తి తల్లి ప్రేమచూపించిందని అన్నారు.ఎక్కడ అభివృద్ధి అనేది జరగలేదని కేవలం పగడ్బాలు పలి కేందుకే ఆ పార్టీ శ్రేణులు పనిచేశారని ప్రస్తుతం ఎ మ్మెల్యే విజయ రమణా రావు సారథ్యంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఇసుక, మట్టి అతి తక్కువ ధరలకు అందిస్తూ ప్రతి పథకా న్ని అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తు న్నారని, ఇందిరమ్మ ఇల్లుకు ఉచితంగా ఇసుక మట్టి అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రై తులకు కటింగ్ లేని వడ్లు కొనుగోలు చేసింది పెద్ద పల్లి నియోజకవర్గమేనని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా కొనుగోలు చేపట్టామన్నారు. బోనస్ ను సైతం రైతులకు అందించామన్నారు. బిఆర్ఎ స్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో సుల్తానా బాద్ ను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేసిందని ఆరో పించారు. గత ప్రభుత్వం సుల్తానాబాద్ మండ లంలోని ప్రతి కార్యాలయాన్ని తరలించుకు పో యారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ప్రతి కార్యాలయా న్ని సుల్తానాబాద్ కు తిరిగి విజయరామారావు తీసుకువచ్చారని అన్నారు. ఐసీడీఎస్ కార్యాల యం తో పాటు ఆధార్ సెంటర్ మార్చురీ గది ని తీసుకురా వడం జరిగిందని తిరిగి సుల్తానాబాద్ కు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే దే అన్నారు. త్వరలో నే ఐసిడిఎస్ అధునాతన అంగులతో ప్రారంభిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు గ తంలో స్కాలర్షిప్ పొందేందుకు డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం నరకయాతన అనుభవించారని ప్రస్తుతం డి ఈ కార్యాలయాన్ని సుల్తానాబాద్ లోనే నెలకొల్పా మని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి భవనాన్ని భ్రష్టు పట్టించారని తిరిగి దానిని ఆధునికరించి మహిళ లకు కొట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థు లకు యూనిఫాంలో అందించే విధంగా కృషి చేశా మన్నారు. గతంలో ఇసుక మట్టి దందా తో రోడ్లను ధ్వంసం చేయగా ప్రస్తుతం ఒక కోటి 70 లక్షల రూ పాయలతో అంబేద్కర్ విగ్రహం నుండి గట్టేపల్లి రోడ్డు వరకు డబుల్ రోడ్డు గా ఆధునికరిస్తున్నామ ని పట్టణంలో బాలల సదన్ ఆశ్రమమాన్ని ఏర్పా టుకు ఒక కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశామన్నారు. గత ప్రభు త్వం లో ప్రజాప్రతిని ధులు మంచినీటి పథకంలో ఒక కోటి 20 లక్షల రూపాయలు బిల్లులు స్వాహా చేశారని ప్రస్తుతం సుల్తానా బాద్ లో 18 కోట్లతో మంచి నీటి పైప్లైన్ నిర్మాణానికి కృషి చేస్తున్నామ న్నారు. సహకార బ్యాంకులో రెండున్నర కోట్ల రూ పాయలతో భూమి కొనుగోలు చేసి నూతన భవ నం నిర్మాణం చేపట్టి ఆధునికరించామన్నారు. ప్ర ధానమంత్రి సడక్ యోజన ద్వారా మూడున్నర కోట్లతో సుద్దాల వరకు బి టి రోడ్డు నిర్మాణం చేప ట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ వంశీకృష్ణ సహకా రంతో సుల్తానాబాద్ రైల్వే స్టేషన్ఆదరికరించి నూ తన లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప ట్టణంలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి ఐదు కోట్లు ప్ర తిపాదనలు చేపట్టి పనులు చేపడుతున్నా మని త్వరలో 14 కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బం డ్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చి రు వ్యాపారుల కోసం పాత కాంప్లెక్స్ ను తొలగిం చి నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నా రు. అధునాతన సౌకర్యాలతో బస్టాండ్ ను ఆధునికరిం చేందుకు కృషి చేస్తున్నామని సు ల్తానాబాద్ లో ఐటి టవర్ నిర్మాణానికి ప్రతిపాదన లు సిద్ధంచేశామ న్నారు.14 కోట్లతో వివిధ అభి వృ ద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని త్వరలో సుల్తానాబాద్ ను అన్ని రంగులతో అభివృద్ధి ప రిచేందుకు ఎమ్మెల్యే నిర్విరామ కృషి చే స్తున్నారని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై కటికనపల్లిలో అవగాహన




ధర్మారం,జూన్ 9 (నినాదం న్యూస్): ఈ మండలం లో నీ కటికనపల్లి రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో " ప్రకృతి వ్యవసాయం " పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో వ్యవసాయ పద్ధతులూ చాలా వరకు మార్పులు జరిగాయి అని అన్నారు. పూర్వకాలం లో రైతులు సహజ సిద్ధంగా వ్యవసాయం చేసి సారవంతమైన భూములు మన తరాలకు అందించారని అని అన్నారు. ప్రస్తుతం రైతులు పెరిగిన అవగాహన రీత్యా వ్యవసాయం లో అనేక రసాయనిక ఎరువులు పురుగు మందులు గడ్డి మందులు వాడుతున్నారు. దాని వలన భూ సారం దెబ్బతిని వ్యవసాయం లో పెట్టుబడి పెరుగుతుంది అన్నారు. రైతు సోదరులు భూసార పరీక్షలు చేసుకుంటూ సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులు పాటించాలీ అని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతు చేలల్లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ , రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

- రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం
- అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్
- స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లితో కలిసి భూమిపూజ చేసిన బండి



**కరీంనగర్, జూన్ 9(నినాదం న్యూస్):** అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం రోజున చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, చొప్ప దండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద 2015-16 నుండి 2019-20 వరకు కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగు నీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలి గినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈ సారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది.మన రాష్ట్రం విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం. నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎంతో దూరద్రుష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతో పాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయిం చలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత



- ప్రజలకు పర్యావరణ హిత ప్రయాణ సౌకర్యం లభిస్తుంది
- మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి లాభాల బాట
- ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది
- ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 9 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు పర్యావరణహిత ప్రయా ణ సౌకర్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు 45 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వాతావరణాన్ని కాపాడు కుంటూ ఆర్టిసి సంస్థ ముందుకు వెళ్లాలని సూచించారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషిచేసిన లాభాలు లేకుండా నష్టాల బాటలో ప్రయాణించిందని నేటి ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని సంక్షేమ బాటలో నడిపించుటకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ మహానగరంలో వాతావరణ ఆహ్లా దకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేసి సామా న్యులకు రవాణా అవస రాలను తీరుస్తున్నదని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేశామని సూర్యాపేట నుండి హైదరాబాద్, దేవర కొండ, మాచర్ల, హనుమ కొండ, యాదగిరిగుట్ట, ఖమ్మం, కోదాడ, మార్గాలలో బస్సులు ప్రయాణి స్తాయని ప్రయా ణికులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నర సింహ, శాసనసభ్యులు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామేలు, ఎమ్మె ల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, సూర్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాస్ చార్జీలను పెంచిన తెలంగాణ ఆర్టీసీ



**హైదరాబాద్, జూన్ 9 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది ప్రయాణికులపై చార్జీల బాదుడుకు సిద్ధమైంది ఈ క్రమంలోనే తాజాగా బస్సు పాస్ రేట్లను పెంచుతూ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో పెరిగిన ధరలు నేటి నుంచే అమలు లోకి రానున్నాయి. ఈ ధరల పెంపు ప్రభావం సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులపై కూడా తీవ్రంగా పడనుంది. ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, పాస్ చార్జీలను సగటున 20 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పెంచినట్టు తెలుస్తోంది. పెరిగిన పాస్ చార్జీలు ప్రకారం.. గతంలో రూ.1,150 ఉన్న ఆర్డినరీ పాస్, ఇప్పుడు రూ.1,400కి పెరిగింది. రూ.1,300గా ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్, ప్రస్తుతం రూ.1, 600కి పెరిగింది. అలాగే రూ.1,450గా ఉన్న మెట్రో డీలక్స్ పాస్, ఇప్పుడు రూ.1,800గా అమలులోకి వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు కూడా గణనీయంగా పెరిగినట్టు అధికారిక సమాచారం.ఈ పెంపుతో సామాన్య ప్రజానీకానికి రవాణా ఖర్చులు అధికమవు తాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రోజూ బస్సుల్లో ప్రయాణించే వారు ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. మరింతగా ప్రభుత్వ వివరణ కోసం ప్రజలుఎదురు చూస్తున్నారు.

# ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ

**హైదరాబాద్, (నినాదం న్యూస్):**ఆర్టీసీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మొండి చేయి చూపించిందని ఆర్టీసీ కార్మికుల జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 5వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రస్తావించకపోవడం, ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడం పట్ల జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కె. హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేశ్, బి.యాదగిరి ముక్తకంఠంతో ఖండించారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఇవాళ సమావేశమైంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే తమ ఉద్యమాన్ని ఉధృతం చేయడమే లక్ష్యంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అందులో భాగంగానే జేఏసీలో కలవని కార్మిక సంఘాలను కూడా తమలో భాగస్వామ్యం కావడానికి, ఉమ్మడి ఎజెండాతో, విశాల ఐక్యతతో ఒకే వేదిక ద్వారా ముందుకు పోవడానికి జూన్ 13వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని ఆర్టీసీ కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన లెటర్లను అన్ని సంఘాల నాయకులకు అందజేస్తామని పేర్కొన్నా రు. ఈ సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిచడం జరుగుతుందన్నారు.



## నినాదం సినిమా



## కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే : అవికా గోర్

యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటీవల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టైజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టెలివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.

## నెట్టింట పాపులర్..మన సీత



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్‌తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబం ధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియా లో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటి కప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుం టుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.



## డెహ్రాడూన్ చేరుకున్న చిరంజీవి అనిల్ రావిపూడి టీం





టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో చిరంజీవి నటిస్తున్న మెగా 157 ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు- వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి అనిల్ రావిపూడి టీం డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయింది. మెగా 157 నెక్ట్స్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి ఈ చిత్రంలో తన రియల్ లైఫ్ నేమ్ శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. .

## నీ ప్రేమ నిరంతర ప్రయాణం

### విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార



కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్ళైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చ ర్యపరిచే విషయం. కానీ.. నీ రూపం లో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు.


## మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది : అమీర్



తరచు వార్తలో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హిందితో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణా దిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడి యన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీ న్ పర్' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబో తున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఎలాంటి సినిమా లను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. ఎన్నో సార్లు మేమి ద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది.

## రాజమౌళి మూవీలో విలన్ పాత్ర

### సున్నితంగా తిరస్కరించిన విక్రమ్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్‌న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించు కోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతు న్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు కూడా ఇటీ వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741